# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 14 ఫిబ్రవరి 2025 : పేజీలు 8


## శేష వాహనంపై శ్రీ రంగనాథుడు దర్శనం



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక పూలం గల్ల సర్కిల్ నందు భక్తులకు శేష వాహనంపై శ్రీదేవి భూదేవి సమీతుడైన శ్రీ రంగనాథుడు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాలలో మూడవ రోజు పులివెందుల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ శేష వాహన సేవ కార్యక్రమాలను నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రామ్మోహన్ పలువురు సంఘ పెద్దలు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అంతకుమునుపు ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి, ఈవో వెంకటరమణలు స్వామివారిని పూజించి, ఉత్సవాలను పర్యవేక్షించారు. ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ నేతృత్వంలో అర్చకులు శశిధర్ స్వామి, రాజసింహ శర్మ నాగ ఫణీంద్ర శర్మ లు స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామి వారు పులివెందుల పూలంగల్ల ప్రాంతం నుంచి శ్రీనివాస హాల్ రోడ్, ముత్యాల వారి వీధి, శ్రీకృష్ణదేవరాయ నగర్, అమ్మవారి శాల వీధుల మీదుగా నగరంలో ఊరేగారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వచ్చేది వేసవికాలం నీటిని వృధాచేయకండి



**-మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి..**

**బద్వేల్, మేజర్ న్యూస్:** రానున్నది వేసవికాలం కాబట్టి మున్సిపాలిటీలోని ప్రజలు నీటిని అనవసరంగా వృధా చేయరాదని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహా రెడ్డి తెలిపారు. మార్నింగ్ వాకులో భాగంగా పట్టణంలోని పలు వార్డులను పరిశీలిస్తున్న సందర్భంగా గృహ యజమానులు మున్సిపాలిటీకి తరఫున పంపిణీ చేసే తెలుగంగ ప్రాజెక్టు ద్వారా నీరు చాలా స్వచ్ఛమైన నీరు అని మున్సిపాలిటీలోని ప్రజలు అనవసరంగా వృధా చేయకుండా గృహ యజమానులు ఇంటిలోని అవసరాల నిమిత్తమే నీరు ఉపయోగించుకోవాలని అలా కాకుండా అనవసరంగా నిర్మాణాలకు గానితెలుగు గంగ నీటిని ఇంటి నిర్మించే స్లాబులకు వాడరాదని మున్సిపాలిటీ విడుదల చేసే నీరులో నీటికి సంబంధించిన కెమికల్స్ మోతాదులో ఫిల్టర్ చేసి అవి ఇంటినిర్మాణాలకు వాడినయెడల త్వరగతిన పగుళ్లువచ్చి మరమ్మత్తులు చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

మిగతా 2లో





## ప్రతి రంగాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తాం..

**-గోకులం,,, పాడి పరిశ్రమకు ప్రోత్సాహం**

**-తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు**

ఒంటిమిట్ట, మేజర్ న్యూస్: గోకులం షెడ్ లతో పాడి పరిశ్రమకు ప్రోత్సాహం లభిస్తుందని, పాడి రైతులు అభివృద్ధి దిశగా నడిచేందుకు ఉపయోగపడుతుందని, తెలుగుదేశం,ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రామాలలో పాడి పరిశ్రమను ప్రోత్సహించేలా టిడిపి ప్రభుత్వం చేపట్టిన గోకులం షెడ్లు పశువుల సంరక్షణకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని,తద్వారా పశు పోషకుల్లో కూటమి ప్రభుత్వం ఆనందం నింపిందని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. గురువారం ఒంటిమిట్ట మండలం, చిన్న కొత్తపల్లె గ్రామం నందు పర్యటిస్తూ ప్రభుత్వ అధికారులు,స్థానిక నాయకులతో కలిసి మినీ గోకులం షెడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 లోనే తెలుగుదేశం ప్రభుత్వం గ్రామాలలో పాడే రైతుల శ్రేయస్సును గుర్తించి గోకులం షెడ్ల నిర్మాణాలకు చర్యలు చేపట్టిందని,అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం గోకులం షెడ్ల నిర్మాణాల పట్ల నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరించి పశు పోషకుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని చమర్తి జగన్ మోహన్ రాజు విమర్శించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గోకులం షెడ్ల నిర్మాణాలకు చర్యలు చేపట్టిందని,గ్రామాలలో పశుపోషణ,గొర్రెలు, మేకల పెంపకానికి పాడి పరిశ్రమకు ఎంతగానో దోహదపడేలా మెరుగైన వసతితో మినీ గోకులం పేరిట షెడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సీనియర్ నాయకులు కొమర వెంకట నరసయ్య,మాజీ ఎంపీటీసీ ఓబినేని సుబ్బమ్మ, ఒంటిమిట్ట మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ నాయుడు, మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్,సీనియర్ నాయకులు శివారెడ్డి,మండల యువ నాయకులు హరినాథ్ రెడ్డి,శరత్ రెడ్డి,సుబ్బారెడ్డి,మామిళ్ళ శ్రీహరి, బొడిచర్ల శ్రీనివాసులు,రాచపల్లె శ్రీనివాసులు, డాక్టర్ శివకుమార్, ఈశ్వరయ్య,మధు,బి.వి రమణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ధన్యవాదాలు..

**- సహకరించిన అధికారులకు, మీడియా మిత్రులకు రుణపడి ఉంటాం**

**-స్మశానాన్ని దక్కించుకోవడం ఆనందంగా ఉంది -బోయినపల్లి వాసుల హర్షం**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్బీ ఎన్నో ఏళ్లుగా తాము పడుతున్న ఇబ్బందులను, అవస్థలను తొలగించి తమకు స్మశానం ఏర్పాటు అయ్యేందుకు సహకరించిన ప్రభుత్వానికి, నాయకులకు,

మిగతా 2లో




## చేతివాటం ప్రదర్శించిన అధికారి..!

**-రెండు బస్తాల బియ్యాన్ని విక్రయించిన ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహ అధికారి**

**-ప్రభుత్వ సొమ్మును కాజేస్తున్న అధికారి**

**-హాస్టల్లోకి నో ఎంట్రీ అంటూ కేకలు వేసిన అధికారి**

**-బాధ్యుల పైన కఠిన చర్యలు తీసుకోవాలి : ఏఐఎస్ఎ**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం గాలివీడు మండలం కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలురు వసతి గృహం అధికారి రెండు బస్తాలు బియ్యం ప్యాకెట్లు అమ్ముకుంటున్న సందర్భంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి

మిగతా 2లో





సూర్య

శుక్రవారం
14 ఫిబ్రవరి 2025

## కురబజాతి పేరుప్రతిష్టలను కప్పల భానుప్రకాష్ పెంచాలి

**- కురబ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లె రెడ్డి ప్రసాద్ ఆకాంక్ష**



**మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ :** కురబల కీర్తి ప్రతిష్టలను కప్పల భానుప్రకాష్ పెంచాలని, తాతయ్య, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని కురబ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లె రెడ్డి ప్రసాద్ ఆకాంక్షించారు. పట్టణానికి చెందిన కప్పల శ్రీరాములు మనవడు,కప్పల రమేష్ తనయుడు కప్పల భానుప్రకాష్ ఉన్నత చదువుల అభ్యసించడానికి ఇంగ్లాండ్ దేశంలోని లండన్ నగరానికి వెళుతున్న నేపథ్యంలో బెల్లె రెడ్డిప్రసాద్ మంగళవారం కురబ సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా సన్మానించి విదేశీయాన శుభాకాంక్షలు తెలిపారు. భానుప్రకాష్ లండన్ నందు ఉన్నత విద్యను పూర్తిచేసి,అత్యున్నత స్థాయి ఉద్యోగం సాధించి తాతయ్య,తల్లిదండ్రులు, కురబ కులస్తులకు పేరు ప్రతిష్టలు పెంచాలని ఆకాంక్షించారు.అదేవిధంగా కురబ విద్యార్థుల విద్యాభివృద్ధికి తనవంతు సహాయ,సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కప్పల రాజన్న,కప్పల అరవింద్,రామిరెడ్డి,కొప్పల నరసింహులు,ఆర్టీసీ రమణ,కోటవారిపల్లె రాఘవ,ఉమా శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 25న మండలస్థాయి టాలెంట్ టెస్ట్

**పుల్లంపేట, మేజర్ న్యూస్:** రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టియు)ఆధ్వర్యంలో ఈనెల 25న ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు పుల్లంపేట మండలం స్థాయిలో టాలెంట్ టెస్ట్ ను స్థానిక సభ హై స్కూల్ నందు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్, వి. సిద్దయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మండల అధ్యక్షుడు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు బాగా సన్నద్ధమవుడానికి ప్రోత్సహించే విధంగా ఈ ప్రతిభా పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా 5వేల నగదు, ద్వితీయ బహుమతిగా 3వేల నగదు,తృతీయ బహుమతిగా 2 వేల నగదు విద్యార్థులకు అదే రోజు అందజేయనున్నట్లు తెలిపారు. పూర్తి వివరములకు 6303701314 నెంబర్ కు సంప్రదించవలెను అన్నారు.

## రాజంపేట పట్టణ సిఐ యల్లమరాజు విఆర్‌కు బదిలీ



రాజంపేట, మేజర్ న్యూస్: రాజంపేట పట్టణ సిఐ యల్లంరాజు ను కడప విఆర్ఓ పంపుతూ పోలీస్ ఉన్నత కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చాయి. ఆరునెలల క్రితం రాజంపేటలో పట్టణ సిఐగా యల్లంరాజు బాధ్యతలు స్వీకరించారు. ఆయన పేరు డిఎస్ పి ప్రమోషన్ లిస్టులో ఉండగా, అతి తక్కువ సమయంలో బదిలీ కావడం చర్చనీయాంసమైంది. ఆయన స్థానంలో నంద్యాలలో పనిచేస్తున్న సిఐ రాజా ను ఇక్కడ నియమించారు. ఆయన బాధ్యతలు తీసుకోవాల్సి ఉంది.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- రాయచోటి ఉప విద్యాశాఖాధికారి శివ ప్రకాష్ రెడ్డి సూచన**



**సంబేపల్లి, మేజర్ న్యూస్:** మార్చిలో నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని రాయచోటి ఉప విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి సూచించారు. గురువారం ఉదయం సంబేపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. సిలబస్ పూర్తయిందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థుల కోసం ఎస్సీఈఆర్టీ రూపొందించిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చేతివాటం ప్రదర్శించిన అధికారి..!

**(మొదటి పేజీ తరువాయి)**తుమ్మల లవకుమార్ పట్టుకుని స్థానిక తాసిల్దార్ కు, జిల్లా బీసీ అధికారి కి సమాచారం అందించారు. వెంటనే తహసిల్దార్, జిల్లా బీసీ అధికారి రైస్ ప్యాకెట్లు ఉన్న లొకేషన్ దగ్గరికి చేరుకొని స్టేట్ మెంట్ రికార్డ్ చేసుకుని బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకుని గోడౌన్ కి తరలించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి తుమ్మల లవకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల ఆకలి తీర్చడానికి పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్లో అమ్ముకొని సొమ్ము చేసుకోవడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంతే కాకుండా దేవలంపల్లి వసతి గృహం నందు పనిచేస్తున్న ఖాదర్ బాషా, రాయచోటి ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహం నందు వాచ్మెన్ గా పనిచేస్తున్న వెంకటేష్ ను ఎటువంటి అపాయింట్మెంట్ ఆర్డర్ లేకుండా ఏ విధంగా గాలివీడు ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలోకి బదిలీ చేస్తారని లవ కుమార్ ప్రశ్నించారు. అదేవిధంగా వసతి గృహంలో ఉన్న కంప్యూటర్ ను అమ్ముకున్నట్లు ప్రాథమిక సమాచారం ఉందన్నారు. రాత్రి సమయంలో 44 మంది విద్యార్థులు భోజనం చేస్తారని, ఉదయం టిఫిన్ సమయానికి 25 మంది మాత్రమే ఉంటారన్నారు. మిగతా విద్యార్థులకు ఎఫ్ ఆర్ ఎస్ వేసుకోవడం జరుగుతుందన్నారు. ఎక్కువ మోతాదులో విద్యార్థులకు బిల్లులు పెట్టుకునీ ప్రభుత్వ సొమ్ము ను కాజేస్తున్నారన్నారు. వెంకటేష్, ఖాదర్ బాషా లను ఏ విధంగా గాలివీడుకు పంపిస్తారు అనే దానిపై విచారణ జరిపి బాద్యులైన వారి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ

## ప్రభుత్వానికి ధన్యవాదాలు..

**(మొదటి పేజీ తరువాయి)**అధికారులకు, మీడియా మిత్రులకు బోయినపల్లి వాసులు ధన్యవాదాలు తెలియజేశారు.

గురువారం బోయినపల్లి స్మశాన స్థలాన్ని చదును చేసి బోర్డు ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బోయినపల్లి వాసులు లో ఆనందం వ్యక్తం చేస్తూ ఎన్నో ఏళ్ల అవస్థలను కూటమి ప్రభుత్వం తీర్చిందని,మా అవస్థలను తీర్చి మా స్మశానం మాకు వచ్చేందుకు పోరాటం సాగించామని, అయితే ఇన్నాళ్లకు అందరి సహకారంతో అడ్డుగోడలను తొలగించి స్మశానం ఏర్పాటు అయిందని, కూటమి ప్రభుత్వానికి ఈ సందర్భంగా బోయినపల్లి వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నీటిని వృధా చేయకండి..

**(మొదటి పేజీ తరువాయి)**అదేవిధంగా మున్సిపాలిటీ నీటినిఅనవసరంగా వృధా చేయరాదని వారికి తెలిపారు. రానున్న వేసవికాలంలో బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మంచినీటి పరంగా ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు ప్రణాళిక బద్ధంగా నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడి బద్వేల్ మున్సిపాలిటీ మంచినీటి రహితంగా ఉండేందుకు మీ అందరి సహకారం ఎంతైనా అవసరం మున్సిపాలిటీలోని ఏవైనా సమస్యలు ఉంటే తనను నేరుగా సంప్రదించవచ్చని ఆయన నీటిని వృధాచేయకుండామున్సిపల్ సిబ్బందికి సహకరించాలని వారిని కోరారు. అనంతరంబద్వేల్ పురపాలక సంఘములోనీ శ్రీకృష్ణ దేవరాయనగర్‌లో తాగు నీటిసరఫరా జరుగుతున్నపుడు నీటిలో క్లోరిన్ శాతాన్ని క్లోరోస్కోప్ తో పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేసిన మునిసిపల్ కమీషనర్ అదేవిధంగా సిబ్బందికి సూచనలు ఇస్తూ నీటి సరఫరా చేయు సిబ్బంది తరచుగా క్లోరిన్ టెస్ట్‌చేస్తూ అవసరమైన జాగ్రతలు తీసుకుంటూ ఉండాలన్నారు. శాంపిల్స్‌తీసి టెస్ట్లు చేసినప్పుడు ఎప్పటికప్పుడు రికార్డు నందు నమోదు చేయాలఅని సిబ్బంది ఆదేశించారు. మునిసిపాలిటీ వాటర్ ట్యాంక్‌లు ప్రతి నెల శుభ్రం చేస్తూ మున్సిపాలిటీలోని ప్రజలకునాణ్యమైన క్లోరినేషన్ వాటర్ ను అందజేయవలెనుఅని ఆయన తెలిపారు.నీరు సరఫరా చేయి సిబ్బంది నిత్యం తిరుగుతూ కుళాయిల దగ్గర పైప్ జాయింట్ల దగ్గర నీరు లీకేజీ జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలకు కూడా అవగాహన



కల్పించి నీరు వృధాకాకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.నీటి సరఫరాలో సమస్య ఎక్కడైన ఏర్పడితే వెంటనే మరమ్మత్తులు చేసి పరిష్క రించి నీటి కొరత లేకుండా చేయాల న్నారు. సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని నీరు వదిలే టైమింగ్ తెలియజేయాలని వీధులలో నీరు వదిలేటప్పుడు ఒకే టైమింగ్ మెయింటైన్ చేయాలని తెలియజేశారు.అక్రమ కుళాయిలు అన్నీ కూడా తక్షణమే రెగ్యులర్ చేయించాలని చేయించుకొని పక్షంలో కుళాయిలు తొలగించాలని సిబ్బందికి ఆదేశించారు.అలాగే ప్రజలందరు కూడా సకాలంలో నీటి పన్నులు తో పాటు అన్ని రకాల పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారుఅనంతరం మున్సిపాలిటీ పరిధిలోనిచికెన్ షాప్ లు తనఖీ చేసి బర్డ్ ఫ్లూ వ్యాప్తి నేపద్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారుఈ కార్యక్రమంలో కమీషనర్ తో పాటు పట్టణ ప్రణాళిక అధికారి సతీష్ , టీపిబిఓ నరసయ్య, శానిటేషన్ ఇన్స్పెక్టర్ , సెక్రటరీ లు మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పీలేరులో కొరడా ఝుళిపించిన రెవెన్యూ యంత్రాంగం

**పీలేరు మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పీలేరులో సర్వే నంబర్ 72/2 లో అక్రమ నిర్మాణాలను గురువారం ఉదయం కూల్చివేశారు.ఎవరైనా సరే ప్రభుత్వ భూములకు జోలికొస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం రెవెన్యూ అధికారులు తెలిపారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో నాగిరెడ్డి కాలనీ, ఎర్రగుంటపల్లి, బోడుమల్లి వారి పల్లి ప్రాంతాలలో అక్రమ కట్టడాలను కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆధ్వర్యం లో రెవెన్యూ అధికారులు తొలగింపు చర్యలు చేపట్టారు. దీనిపై తమకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా తొలగించడం సరికాదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఎంజాయ్మెంట్ పేరుతో భూములు కొనుగోలు చేశామని, కలెక్టర్ తమను ఆదుకోవాలని బాధితులు కోరారు.





## చెన్నై విమానాశ్రయం నుంచి తిరిగి వస్తు ఇద్దరు మృతి

**కేవి పల్లి మేజర్ న్యూస్:** సంబేపల్లి మండలం, బోయపల్లి రౌతుకుంట గ్రామానికి చెందిన లేట్ వెంకటరమణ భార్య ఇంజేటి బుజ్జమ్మ కువైట్ దేశానికి జీవనోపాధి కి వెళ్ళి ఆమె గురువారం రాత్రి సుమారు 12.45 గంటలకు విమానం దిగినది. ఆమె ను పిలుచుకొని రావుటకు ఆమె బంధువు అయిన చిన్నమండెం మండలం, కొండమోలు గ్రామానికి చెందిన రామ లక్ష్మణ్ అనుతను అతని స్నేహితుడైన చిన్నమండెం కు చెందిన ఆఫ్ఘాన్ రఫీక్ ఖాన్ యొక్క టొయోటా ఇతియోస్ కార్ దాని రిజిస్ట్రేషన్ నెం.ఎపి39డిఇ0184లో బుధవారం సాయంత్రం బయలుదేరి, చెన్నై విమానాశ్రయంకు చేరుకొని, అక్కడ కువైట్ నుంచి వచ్చి దిగిన బుజ్జమ్మను ఎక్కించుకొని, తిరుగు ప్రయాణంలో ఆఫ్ఘాన్ రఫీక్ ఖాన్‌పై తెలిపిన కార్ తోలుతుండగా, వెనుక సీట్‌లో రామ లక్ష్మణ్ మరియు బుజ్జమ్మ కూర్చొని ఉండగా, మార్గమధ్యలో వారు గురువారం ఉదయం సుమారు 06.30 గంటలకు పీలేరు-రాయచోటి రోడ్ లో, కలికిరి మండలం, ఈతమానువడ్డీపల్లి దగ్గరకు వచ్చేసరికి, పై తెలిపిన కార్ ను ఆఫ్ఘాన్ రఫీక్ ఖాన్ అతివేగంగా, అజాగ్రత్తగా పీలేరు వైపు నుంచి రాయచోటి వైపుకు తోలి, వేగాన్ని అదుపుచేయలేక, రోడ్ కు ఎడమ వైపు ఉన్న ఒక కల్వర్ట్ కు గుద్దగా, ముగ్గురికి గాయాలు అవ్వగా, గాయాలపాలైన ఆఫ్ఘాన్ రఫీక్ ఖాన్, రామ లక్ష్మణ్ మరియు బుజ్జమ్మలను స్థానికులు 108 అంబులెన్స్ లో పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి పంపిచారు. ప్రథమ చికిత్స తరువాత ఆఫ్ఘాన్ రఫీక్ ఖాన్ మరియు బుజ్జమ్మలను వాళ్ళ బంధువులు, తిరుపతి రుయా ఆసుపత్రికి పిలుచుకొని పోయారు. మార్గమధ్యలో డ్రైవర్ ఆఫ్ఘాన్ రఫీక్ ఖాన్ చనిపోగా, అతని శవమును పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో పెట్టినారు. తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుజ్జమ్మ కుడా చనిపోయినది. డ్రైవర్ ఆఫ్ఘాన్ రఫీక్ ఖాన్‌కు భార్య, ఒక కొడుకు మరియు ఇద్దరు కూతుర్లుఉన్నారు. బుజ్జమ్మ భర్త చనిపోగా, వాళ్ళకు పిల్లలు లేరు. రామ లక్ష్మణ్ ఫిర్యాదు పై, కలికిరి అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్, ఇన్స్పెక్టర్ రెడ్డి శేఖర్ ఆదేశాల మేరకు, హెడ్ కానిస్టేబుల్ మనోహర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# విశ్వం కళాశాలలో ఘనంగా ఈసిఈ అసోసియేషన్ ప్రారంభం

– ముఖ్యఅతిథిగా హాజరైన జేఎన్టీయూ కలికిరి ప్రొఫెసర్ డాక్టర్ అర్.రమణా రెడ్డి





**కురబలకోట,మేజర్ న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాల నందు ఈసిఈ బ్రాంచ్ విద్యార్థులకు ఉపయోగ పడేటట్లు అసోసియేషనుని గురువారం ప్రారంభిం చినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్టీయూకలికిరి నుంచి ఈసిఈ విభాగము నుండి ప్రొఫెసర్ డాక్టర్ అర్.రమణా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అసోసి యేషనుని ప్రారం భించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లా డుతూ ఈసీఈ విభాగంలో వివిఎల్ఎస్ఐ ఎంబిడెడ్ సిస్టమ్స్ మీద విద్యార్థులకు అవగాహన కల్పిం చారు .అనంతరం ఈసీఈ హెచ్ఓడి డాక్టర్ బి.డి.వెంకట రమణా రెడ్డి మాట్లా డుతూ ఈ అసోసియేషన్ నందు విద్యా ర్థులను అభివృద్ధి చేయడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహి స్తామని తెలిపారు. అదే విధంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ ఈసీఈ విద్యా ర్థులను అధ్యాపకులను అసోసియేషన్ ప్రారంభిం చినందుకు అభినందిం చారు.ఇలాంటి కార్యక్ర మాలు ఈసిఈ డిపార్ట్మెంటు లో ఇంకా చాలా జరగాలని తెలిపారు. కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తరచూ ఇలాంటి కార్యక్రమాలు జరగాలని దీని ద్వారా విద్యా ర్థులు కొత్త టెక్నాలజీలో అభివృద్ధి చెందుతారని తెలి పారు.ఈకార్యక్రమంలోకలికిరి జేఎన్టీయూ ప్రొఫెసర్ డాక్టర్అర్.రమణారెడ్డి,కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# భూకబ్జాదారులు,ఆక్రమణదారులపై ఉక్కుపాదం మోపండి

– అధికారులకు సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ ఆదేశం



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట పట్టణంలో మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ గురువారం సుడిగాలి పర్యటన నిర్వహిం చారు. సబ్ కలెక్టర్ రావడంతో అర్జీదారులు పోటెత్తారు.బి.కొత్తకోటలో ఆక్రమణలు చేసిన కబ్జాదారులపై స్థానిక ప్రజలు పెద్దఎత్తున ఫిర్యాదులు చేశారు.పట్టణ పరిధిలోని మున్సిపల్ ఆస్తులు,రెవెన్యూ ఆస్తులు ఆక్రమణలపై ఫిర్యాదు చేయడంతో సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి అనధికారికంగా కట్టడాలు నిర్మించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ విషయంలో ఎంతటి వారైనా ఉపేక్షించమని, కట్టడాలను తొలగిస్తా మన్నారు.అడ్డొచ్చిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బి.కొత్తకోట తహసిల్దార్ మహ మ్మద్ అజారుద్దీన్,పోలీస్ శాఖను ఆదేశిం చారు.కబ్జాదారులపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు పెరిగిపోయాయని,వాటిని అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమించినట్లు ప్రజల దృష్టికి వస్తేరెవెన్యూఅధికారులకు సమాచారం ఇవ్వాల న్నారు. అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు.

# శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కళా శాలలో ఫస్ట్ సోర్స్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో క్యాంప్స్ డ్రైవ్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును సమృద్ధిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. గురువారం ఈ క్యాంపస్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించి ఈ కార్యక్ర మానికి 80 మంది విద్యార్థులు హాజరుఅవ్వగావారిలో 25 మంది విద్యార్థులు చక్కటి ప్రతిభను ప్రదర్శించి ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని ఆయన తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల్లో విద్యార్థులు సుదీర్ఘ ప్రయాణంలో విజయం సాధించాలంటే ఆత్మవిశ్వాసం కష్టపడే మనస్తత్వం అవసరమని విద్యార్థులు తమ కాలేజీలో చదివి ప్రతిభను వారు కనబరిచారని వారందరిని మనస్ఫూర్తిగా అభినం దిస్తున్నట్లు ముత్యాల పెంచలయ్య పేర్కొన్నారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వారిని ఆశీర్వదించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి శ్రీనివాసులు ప్లేస్మెంట్ అడపాల శివకుమార్, కంపెనీ అధికారులు శ్రీ అరుళ్, అనిల్ కుమార్ అలాగే మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ప్లేస్మెంట్ అధికారి పి వెంకట ప్రసాద్ కళాశాల చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పిడియస్సు విలీన సభను జయప్రదం చేయాలని పోస్టర్లు ఆవిష్కరణ




**రాజంపేట, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం ఉన్న రెండు కార్యవర్గాలు నెల్లూరు నగరంలో ఈనెల 14న విలీన సభ నిర్వహిస్తున్నామని ఈ సభలను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం నాడు రాజంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోస్టర్లు జిల్లా నాయకులు హరినితిన్ రెడ్డయ్య వినోద్ లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ 1974 అక్టోబర్ 12న హైదరాబాద్ ఉస్మా నియా యూనివర్సిటీ కేంద్రంగా ఏర్పడిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు) గడచిన 50ఏళ్ళుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యల కోసం పోరాడుతుందని చిన్న చిన్న కారణాలతో 2013లో రెండుగా చీలిపోయి కొంత నష్టాన్ని చవిచూసిందని గత రెండేళ్ళుగా రెండు సంస్థలు చర్చించుకున్న ఫలితంగా ఈ నెల 14న నెల్లూరు నగరంలో ఏకం కాబోతుందని వారు తెలిపారు. పిడిఎస్ యు సంఘం చరిత్రలో చారిత్రాత్మకమైని ఈ ఐక్యత దేశంలో మరిన్ని విప్లవ విద్యార్థి సంఘాల ఐక్యతకు తోడ్పాటను అంది స్తుందన్ని దీనిద్వారా దేశంలో బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మిస్తున్నామన్నారు. తెలుగు రెండు రాష్ట్రాల నుండే కాకుండా దేశంలో సుమారు 13 రాష్ట్రాలపైనే సంబంధాలు కుదుర్చుకొని ఉందని వారు తెలిపారు రాబోయే రోజులలో దేశంలోనే సమ సమాజ స్థాపన కై, ఉచిత విద్య వైద్యం ఉపాధి కోసం ఐక్య కార్యచరణగా దేశంలోని నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన మరియు యుజిసి అవలంబిస్తున్న కొత్త విధానాలను న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020 విశ్వవిద్యాలయాల్లో మతోన్మాద శక్తులకు వ్యతిరే కంగా పోరాడుతామని వారు పులుపునిచ్చారు. కావున నెల్లూరు నగరంలో 14న జరిగే పిడియస్ యు సంస్థల విలీన సభను విద్యార్థులు యువత పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యు నాయకులు సాయి గణేష్ రాఘవులు తదితరులు పాల్గొన్నారు.



# వల్లభనేని వంశీ అరెస్టు హర్షణీయం

టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే వల్ల భనేని వంశీ అరెస్ట్ హర్షనీయమని టిఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ తెలియ జేశారు. గురువారం నాడు పార్లమెంట్ క్యాంపు కార్యాలయం నందు ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వల్లభనేని వంశీ రాష్ట్రానికి పట్టిన ఒక చీడపురుగు అని,వల్లభనేని వంశీ లాంటి వారిని వేటాడే ఆట మొదలైందనీ ,మా కన్నతల్లి లాంటి పార్టీ కార్యాలయంపై దాడి చేయించిన దుర్మార్గుడు ఈ వల్లభనేని వంశీ అని,ఎన్టీఆర్ కుమార్తె నారా భువనేశ్వరుని ఇష్టం వచ్చినట్టు మాట్లాడిన వంశీకి తగిన శాస్తి జరుగుతుందన్నారు.వంశి అరెస్టుతో కూటమికి ఓటేసిన ప్రజలంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారనీ, నారా లోకేష్ రెడ్ బుక్ ఓపెన్ అయితే ఎలా ఉంటుందో ఈరోజు నుంచి తెలు స్తుందనీ ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్పార్లమెంట్అధ్యక్షులుపోలి శివకు మార్,తెలుగుయువత పార్లమెంట్ అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు రైతు విశిష్ట గుర్తింపు కార్డు తప్పనిసరి

– ఏవో మమతారెడ్డి



**కలికిరి మేజర్ న్యూస్:** భూమి కలిగిన ప్రతి రైతు 11 నెంబర్లతో కూడిన రైతు విశిష్ట గుర్తింపు కార్డును పొందుట కొరకు మీ యొక్క రైతు సేవ కేంద్రం పరిధిలో రైతు సేవ కేంద్ర సిబ్బంది ద్వారా పొందవలెను అని వ్యవసాయ అధికారిణి మమతారెడ్డి తెలిపారు. మండల పరిధిలో మొత్తం రైతులు 8587 మంది భూమి కలిగిన రైతులు ఉన్నారని ఇందులో ప్రస్తుతం 900 మంది రైతులు మాత్రమే రిజిస్ట్రేషన్ పొంది ఉన్నారు, కావున ప్రతి రైతు ఈ నెలాఖరు లోపల ఈ రైతు గుర్తింపు కార్డును పొందవలసినదిగా కోరారు. ఈ గుర్తింపు కార్డు పొందని యెడల సదరు రైతులు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ మరియు ప్రభుత్వం నుండి ఎటువంటి లబ్ధి పొందుటకు అర్హులు కారని, రైతులు తమ వెంట తీసుకు వెళ్ళవలసిన పత్రాలు ఆధార్ కార్డు జిరాక్స్ పట్టాదారు పాసుబుక్, జిరాక్స్ ఆధార్ లింకు అయిన ఫోన్ నెంబర్ అని తెలిపారు.

# బిసి రుణాల దరఖాస్తు గడువు పెంపు

ఎం.పి.డి.వొ.నూర్జహాన్



**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరవల్లి మండలం ప్రభుత్వం అందిస్తున్న బిసి కార్పొరేషన్ రుణాలను అర్హులందరికీ అందజేయడానికి లబ్ధిదారుల నుం డి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని వివిధ కార్పొరేషన్ల ద్వారా అందజేసే యూనిట్ లకు ప్రభుత్వం దరఖాస్తు గడువును ఫిబ్రవరి 12వ తేదీ నుండి 15వ తేది వరకు దరఖాస్తుల గడు వును పెంచిందని అర్హులైన వారు స్వయం ఉపాధి కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని గురువారం వీరబల్లి మండల ఎంపీడీవో పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు.

# పదవులకు అలంకారం తీసుకొస్తున్న నాయకుడు ఎస్.ఏ.కరీముల్లా

– నిస్సార్ అహ్మద్,నరేష్ కుమార్ రెడ్డిల ఆకాంక్ష

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** టెలికాం అడ్వైజరీ కమిటీ డైరెక్టరుగా నియమించబడిన మాజీ అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ. కరీముల్లా ఆయన సతీమణి 14వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ షేక్ షబా నాలు మదనపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్‌నుమర్యాద పూర్వకంగా కలిసి తన నియామకం పట్ల ధన్యవాదాలు తెలిపారు.అలాగే మాజీ ఎమ్మెల్సి బి.నరేష్ కుమార్ రెడ్డిని కలసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చాలు అందించి శాలువతోసన్మానించారు.ఈసందర్భంగావారుమాట్లాడుతూ ఎస్.ఏ. కరీముల్లాకు ఏ పదవి అప్పగించిన సమర్థవంతంగా నిర్వహిస్తారన్నారు. గతంలో వక్ఫ్ బోర్డు అన్నమయ్య జిల్లా ఛైర్మనుగా ఎంతో అద్భుతంగా పనిచేశారనికితాబునిచ్చారు.అనంతరంకరీముల్లామాట్లాడుతూ బిఎస్ఎన్ ఎల్ టెలికం వినియోగదారుల సమస్యల పరిష్కారానికి బాధ్యతగా సేవలు అందిస్తాననిపేర్కొన్నారు.అదేవిధంగాఅధిష్టానంఆదేశాలమేరకు కార్యక్ర మాలు నిర్వహిస్తు పార్టీ అభివృద్ధికి సేవలు అందిస్తామని స్పష్టం చేశారు.



# పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకులను ఎప్పటికీ మరువదు

### పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేసిన సీనియర్ నాయకులను పార్టీ అధిష్టానం ఎప్పటికీ మరువదని వారు చేసిన కృషికి తగినంత పురస్కారం లభిస్తుందని గురు వారం ఒంటిమిట్ట మండలం చిన్న కొత్తపల్లి గ్రామంలో పర్యటించిన రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి. జగన్మోహన్ రాజు సీనియర్ నాయకుని గృహంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆ గ్రామంలో పర్యటించి సీనియర్ నాయకుడు మామిడి. శ్రీనివాసులు స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకులకు ఎప్పటికీ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆయన చేసిన సేవలకు పార్టీ గుర్తిస్తుంద న్నారు. అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో పని చేస్తున్నానని ఎన్నికలు వస్తే పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేశానన్నారు. 20 సంవత్సరాలుగా పార్టీ మండలాధ్యక్షులుగా పనిచేశానని ప్రస్తుతము ఆరోగ్య సమస్య ఉన్నందువల్ల తాను పార్టీ బలోపేతానికి కృషి చేయలేకపోతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి టిడిపి నాయకులు తదితరులు ఉన్నారు.

## మిట్స్ కళాశాలలో ఘనంగా ప్రపంచ రేడియో దినోత్సవం





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (మిట్స్ కళాశాల) మిట్స్ 90.8 కమ్యూనిటీ రేడియో ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ రేడియో దినోత్సవాన్ని పురస్కరించుకొని సెమినార్ హాలులో రేడియో దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ ఒకప్పుడు ప్రజలకు వినోదం,విజ్ఞానం కోసం అందరూ రేడియో వినేవాళ్ళని,మన కళాశాలలో యాజమాన్యం కమ్యూనిటీ రేడియోను ప్రారంభించడం మీలోని సృజనాత్మకతను పెంపో దించేందుకు,నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఉపయోగపడు తుందన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత ఆకాశవాణి ఉద్యోగి ఏ.మల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో రేడియో అత్యుత్తమంగా పని చేస్తుందని,మిట్స్ కమ్యూనిటీ రేడియోను విద్యార్థులు ఉపయోగించుకోవాలని అన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు నగదు పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ మేనేజర్ నరసింహ చార్లు, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రాజేష్,టెక్నికల్ కోఆర్డినేటర్ అరవింద్ రాజ్,స్టేషన్ కో-ఆర్డినేటర్ సతీశ్ ఫాకల్టి మెంబర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్యదైవం శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్

### - భాజపా నాయకులు వరదారెడ్డి నారదరెడ్డి - 286వ జయంతి కరపత్రాలు ఆవిష్కరణ



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** బంజారాల ఆరాధ్యదైవం శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ అని ఆయన 286వ జయంతిని పురస్కరించుకొని గురు వారం పట్టణంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ నాయకులు వరదారెడ్డి నారదరెడ్డి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా బంజారా నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది ఫిబ్రవరి 15న శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను బంజారాలు ఎంతో ఘనంగా జరుపుకుంటార న్నారు. అదేవిధంగా ఈ ఏడాది సైతం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశార న్నారు. సంత్ శ్రీసేవాలాల్ మహా రాజ్ ఒక సంఘ సంస్కర్త,ప్రకృతి ప్రేమికుడు,ఆధ్యాత్మిక గురువు, బంజారాలసంస్కృతిసంప్రదాయాల పరిరక్షకుడు, జాతి ఉద్ధారకుడు, సేవాలాల్ తన పాటల రచనల ద్వారా ప్రజలను జాగృతం చేయడానికి అనేక ప్రభోధాలను బోధించారని కొనియాడారు. సేవాలాల్ ప్రజల మూఢ విశ్వాసమైన జంతు బలికి తీవ్ర వ్యతిరేకి,జాతి జాగృతి కోసం ఎంతో హితబోధన చేశారు. ఇందులో భాగంగా ఈనెల 15న శనివారం ఉదయం 8 గంట లకు సుగాలిమిట్ట సేవా గడ్ నుండి పుంగనూరు ముడెప్ప సర్కిల్ వరకు ర్యాలీ,మధ్యాహ్నం 12 గంటలకు పూజ,భోగ్ భండార్,1 గంట నుండి 3 గంటల వరకు సుగాలి మిట్ట సేవా గడ్ వద్ద అన్నదాన కార్యక్రమం, సాయంత్రం మూడు గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు,జాగారం,భక్తి పాటలు, సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్ర చదవడం తదితర కార్యక్రమాలు నిర్వహించబడునున్నారు. కావున ఈ కార్యక్రమానికి బంజారాల పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్ కుమార్,బంజారా నాయకులు పాల్గొన్నారు.

# సమర్ధ నాయకత్వం ఎస్.ఏ.కరీముల్లా సొంతం

### - కొనియాడిన సత్యనారాయణ మెడికల్స్ అధినేత ఎన్.సత్యప్రసాద్



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** సమర్ధ నాయకత్వం ఎస్.ఏ.కరీముల్లా సొంతమని అన్నమయ్య జిల్లా మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి,సత్యనారాయణ మెడికల్స్ నిర్వాహకులు ఎన్.సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఇటీవల టెలికాం అడ్వైజరీ కమిటీ డైరెక్టరుగా జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా నియమితుల య్యారు. ఈ నేపథ్యంలో గురువారం ఎస్.ఏ.కరీముల్లాను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యప్రసాద్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని,పార్టీ బలోపేతానికి అలుపెరుగని కృషి చేశారన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డితో సన్నిహిత సంబంధాలు ఆయన కొనసాగిస్తు న్నారని గుర్తు చేశారు. ఆయన సమర్థతను గుర్తించి అన్నమయ్య జిల్లా వక్ఫ్ ఛైర్మన్ పదవిని అప్పగించింద న్నారు. ఆయన సతీమణి 14వ వార్డు కౌన్సిలర్ షేక్ షబానాతో కలిసి ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందిస్తు న్నారని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని సత్యప్రసాద్ వెల్లడించారు.

# రాయచోటి ఇన్‌ఛార్జి తహసీల్దార్‌గా నరసింహ కుమార్



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాయచోటి ఇన్ ఛార్జి తహసీల్దార్‌గా నరసింహ కుమార్ గురువారం నాడు భాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలోరాయచోటి డిప్యూటీ తహసీల్దార్‌గా, ఇన్ ఛార్జి తహసీల్దార్‌గా, పుల్లంపేట ఇన్ ఛార్జి తహసీల్దార్‌గా, కలెక్టరేట్‌లో ఎన్నికల విభాగంలో ఆకౌంట్ సెక్షన్‌లో సూపర్ఇండెంట్‌గా పనిచేశారు. ప్రస్తుతం రాయచోటి తహసీల్దార్ పుల్లారెడ్డి నందలూరు కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో నరసింహకుమార్ ను నియమించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ సైకం వంశీ రెడ్డి ఇన్ ఛార్జి తహసీల్దారు నరసింహ కుమార్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రశాంతి తహసీల్దారుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా రెవెన్యూ సిబ్బంది కూడా తహసీల్దారుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సదర్భంగా ఇన్‌ఛార్జితహసీల్దారు నరసింహ కుమార్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారంలోతనవంతుగాకృషి చేస్తానన్నారు. ప్రభుత్వభములు అన్యాక్రాంతం కాకుండా తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు. రెవెన్యూ సిబ్బంది కూడా కార్యాలయానికి వచ్చిన ప్రజలను ప్రేమతో పలుకరిస్తూ వారి సమస్యలను పరిష్కరించా లన్నారు.

# వేమన సతీష్ పుట్టిన రోజు వేడుకలో పాల్గొన్న ప్రభుత్వ విప్, అరవ శ్రీధర్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, మాజీ తానా తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా అధ్యక్షుడు వేమన సతీష్ పుట్టిన రోజు వేడుక రాజంపేట అశోక గార్డెన్స్ కల్యాణ మండపం నందు జరుగుతున్న సందర్భంగా పుట్టిన రోజు వేడుకకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఎన్డీఏ కుటమి నాయుకులు పాల్గొన్నారు.



# కాశిరెడ్డి నాయన స్వామిని దర్శించుకున్న చమర్తి జగన్మోహన్ రాజు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** శ్రీశ్రీశ్రీ సద్గురు కాశిరెడ్డి నాయన స్వామిని దర్శించుకున్న తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు టిడిపి నాయకులు కడప జిల్లా సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శివుని పల్లె గ్రామ సమీపాన వెలసిన సద్గురు కాశిరెడ్డి నాయన తిరుణాల సందర్భంగా గురువారం ఉదయం చమర్తి జగన్మోహన్ రాజుకు సాల్వాతో సత్కరించి పూలమాల వేసి స్వాగతం పలికిన తెలుగుదేశం పార్టీ నాయకులు అనంతరం స్వామి వారిని దర్శించుకుని స్వామి వారికి కాయ కర్పూరం సమర్పించారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి గ్రామ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు , ఎక్స్ జెడ్పిటిసి చలమయ్య యాదవ్ ఒంటిమిట్ట ఎక్స్ ఎంపీపీ లక్ష్మీ నారాయణనాయుడు మండల బీసీ నాయకులు గాలి సుబ్బయ్య యాదవ్, మహేశ్వర్ రెడ్డి , రవి గౌడు, నట శేఖర్, కాడే రెడ్డయ్య నాయుడు, తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముస్లిం ఐక్య వేదిక కార్మిక విభాగంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా నవాజ్



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ముస్లిం ఐక్యవేదిక కార్మక విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా అన్నమయ్య జిల్లాకు చెందిన నవాజ్ క్రిష్ ను నియమిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు సయ్యద్ జాఫర్ అలీ నియామక పత్రాన్ని జారీ చేశారు. ఈ సందర్భంగా నవాజ్ క్రిష్ మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ముస్లిం కార్మికుల కోసం పని చేస్తున్న సంస్థలో తన వంతు కృషి చేస్తూ సలహాలు, సహకారాలు అందిస్తానన్నారు. ఈ భాధ్యతను విజయవంతంగా నిర్వహిస్తారని ముస్లింల కార్మిక అభ్యున్నతికి తోడ్పడుతానని నవాజ్ క్రిష్ తెలిపారు.

# స్వార్థపరులు మాత్రమే పార్టీ వీడారు

**స్వార్థ రాజకీయాలు చేయడం టిడిపి నాయకులకు తగదు - టిడిపి అనైతిక రాజకీయాలు చేస్తోంది**
**ప్రాణం ఉన్నంతవరకు వైఎస్ కుటుంబం వెంటేఉంటాం పురపాలక కౌన్సిలర్లు**




పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఇద్దరు వైకాపా కౌన్సిలర్లు కేవలం తమ స్వార్థం కోసమే పార్టీని వీడారు. పులివెందులలోటిడిపి నాయకుల నీచ రాజకీయాలు మరోసారి బయటపడ్డాయి. టిడిపి నాయకులు కేవలం తమ రాజకీయం ఉనికి కోసం డబ్బులతో అలాగే ఇతర ప్రలోభాల గురిచేసి వైసీపీ కౌన్సిలర్లను సంతలో పశువుల మాదిరి కొనడం జరిగిందని పులివెందుల పుంపాలక వైకాపా కౌన్సిలర్లు పేర్కొన్నారు ఈ సందర్భంగా బుధవారం పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వైకాపా కౌన్సిలర్ మాట్లాడుతూ వైయస్సార్ కుటుంబం తమపై ఎంతో నమ్మకం ఉంచి తమకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున కౌన్సిలర్లుగా అవకాశం ఇవ్వడం జరిగింది. పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిలు తమ పట్ల ఎంతో గౌరవంగా పార్టీలో స్థానం ఇచ్చి మా వార్డులలోని ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించారు. పులివెందుల పట్టణంలో గాని అలాగే వార్డులలో గాని ఏమైనా సమస్యలు ఉంటే వైఎస్ మనోహర్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకువెళితే ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించి ఇబ్బందులు లేకుండా చేశారు. పార్టీలో కార్యకర్తలుగా ఉన్న తమకు కౌన్సిలర్లుగా చేసి ప్రజలకు సేవ చేసే భాగ్యం వైయస్ కుటుంబం కల్పించాలన్నారు. అలాంటి వైయస్ కుటుంబాన్ని ఇద్దరు వ్యక్తులు మోసం చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాము. అధికార పార్టీ నాయకుల ప్రలోభాలకు లొంగిపోవడం సిగ్గుచేటు. పార్టీ వీడిన కౌన్సిలర్లకు పార్టీలో సముచిత స్థానం కల్పించడం జరిగింది. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆ కౌన్సిలర్లు అన్ని రకాలుగా లబ్ధి పొందడం కూడా జరిగింది. ఇప్పుడు కేవలం డబ్బుకి ఆశపడి కన్న తల్లి లాంటి పార్టీని వదిలి వెళ్లడం నీచమైన చర్య. అధికార పార్టీ నాయకులు పులివెందులలో ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో శ్రద్ధ పట్టాలి. వారి పార్టీ అధికారంలో ఉంది కాబట్టి పులి వెందులకు ఏదైనా నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తే ప్రజలు హర్షిస్తారు. అలాకాకుండా వారు అనైతికంగా సంపాదించిన డబ్బులతో ఇలా కౌన్సిలర్లను కొనుగోలు చేయడం పట్ల ప్రజలు అసహ్యించుకుంటున్నారు. అధికార పార్టీ నాయకులు ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా తామంతా వైయస్ కుటుంబం వెంటే నడుస్తామని వైకాపా కౌన్సిలర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్లు పార్నపల్లి కిషోర్ లక్ష్మీ ప్రసన్న లక్ష్మీ భార్గవి, శ్యామల, సలీమా, విజయ నాయుడు ,ఖాదర్, పురుషోత్తం, ఇతర వైకాపా కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా భారీఫ్లెక్సీలు ఏర్పాటు..
## పొరపాటు జరిగితే తప్పని గాయాలు..!

**కూటమి నాయకుల మెప్పు పొందేందుకు భారీ ఫ్లెక్సీ - పట్టించుకోని మున్సిపల్ అధికారులు**
**చిన్న గాయాలతో తప్పించుకున్న వైసీపీ నాయకుడు**





బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన రహదారి వెంబడి సుందరీకరణలో భాగంగా డివైడర్ మధ్య భాగంలో విద్యుత్ దీపాల కోసం ఏర్పాటుచేసిన విద్యుత్ స్తంభాలకు మున్సిపాలిటీ అనుమతులు లేకుండానే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అభిమానులు తమ తమ నాయకుల వద్ద మెప్పు పొందేందుకు భారీ ఎత్తున ఫ్లెక్సీలనుప్రధాన రహదారులు వెంబడి ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీఅనుమతులు లేకుండా ఏర్పాటు చేసినప్పటికీ వారిని కట్టడి చేయడంలో మున్సిపాలిటీ అధికారులు విఫలం కొద్దిరోజుల కిందట మైదుకూరు రోడ్డు లో అధికార పార్టీకి చెందిన నాయకుని ఆఫీసు ఉండడం వల్ల కొద్దిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినప్పటికీ వాటికి అనుసంధానంగా పక్క మండలాలకు చెందిన అధికార పార్టీ నాయకులు విచ్చలవిడిగా ప్రధాన రహదారులు వెంబడి భారీ ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో అవి ఏవైనా గాలి ఊడి పడినట్లయితే ప్రమాదం జరుగుతోంది తెలిసినప్పటికీ అధికారులు చర్యలు చేపట్టకపోవడం విడ్డూరమని పలువురు ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. అవి కూడా దాదాపుగా 20 అడుగుల పైబడి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో ప్రధాన రహదారుల వెంబడి ప్రతినిత్యం భారీ వాహనాలు అదేవిధంగా మోటార్ వాహనాలతో ప్రయాణికులు నిత్యం ప్రయాణిస్తూనే ఉంటారు ఉన్న ఫలంగా అవి ఏమైనా ఊడిపడినట్లయితే వాటి వల్ల భారీగా ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఉన్నది. దానికి నిదర్శనం మున్సిపాలిటీ పరిధి సిద్ధవటం రోడ్డు స్థానిక ఎన్జీవో కాలనీ మెయిన్ రోడ్డు ప్రధాన రహదారి విద్యుత్ స్తంభానికి పైన వేసిన ఫ్లెక్సీ కిందపడి అదే రహదారులో ప్రయాణిస్తున్న వైసీపీ నాయకుడు మండల కన్వీనర్ పోకల మల్లేశ్వర రెడ్డి పై అకస్మాత్తుగాపడడంతో త్రుటిలో ప్రాణాపాయ స్థితిలో నుంచి తప్పించుకొని స్వల్పంగా కాలికి చేతికి గాయాల పాలయ్యాడు. ఇలాంటి ప్రమాదాలు జరక్కుండా అనుమతి లేకుండా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొని భారీ ఫ్లెక్సీలనుతొలగించాలని పలువురు స్థానికులు కోరుకుంటున్నారు . రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగి మున్సిపాలిటీ సుందరీకరణ భాగంలో లక్షలాది రూపాయలతోఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు కనబడకుండా ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంలో అంతరాయంగా ఉన్నాయని పలువురు మున్సిపాలిటీ%శ్రీశీ% అక్రమంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ చెబుతున్నప్పటికీ ఆదేశాలు ఏర్పాటు చేయకుండా ఇష్టానుసారంగా కూటమి నాయకులు కలిగించడం బాధాకరమని పలువురు తెలిపారు.

# రోడ్డు ప్రమాదం : వ్యక్తికి తీవ్ర గాయాలు



పులివెందుల క్రైమ్, మేజర్‌న్యూస్ : ఆర్టీవో కార్యాలయ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టి ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయి పరిస్థితి విషమం నెలకొంది. వివరాలకు వెళితే పులివెందుల ఆర్డిఓ కార్యాలయం సమీపాన ఘోర రోడ్డు ప్రమాదం గురువారం రాత్రి సంఘటన నెలకొంది గాయాలు పాలైన వ్యక్తి సింహాద్రిపురం మండలం బలపనూరు గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. అటుగా వెళుతున్న స్థానికులు సమాచారం ఇవ్వగా ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. గాయాలు పాలైన వ్యక్తిని వైద్య చికిత్సల కోసం ఆసుపత్రికి తరలించారు. ఏది ఏమైనప్పటికీ పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

# జొన్న సొప్పలోడుకు అంటుకున్న మంటలు




జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: పట్టణంలోని పాత బస్టాండ్ కూడలిలో గురువారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో జొన్న సోప్ప లోడు ట్రాక్టర్ పై వెళ్తున్నప్పుడు ఒక్కసారిగా చొప్పలోడుపై నిప్పురవ్వలు పడి మంటలు చెలరేగాయి. పోలీసుల వివరాల మేరకు జమ్మలమడుగు మండలం పరిధిలోని ఎస్.ఉప్పలపాడు గ్రామం నుంచి ముద్దనూరు మండలంలోని గంగాదేవి పల్లెకు ట్రాక్టర్ పై జొన్న సొప్ప(పశువుల మేత) తీసుకొని వెళ్తుండగా మార్గమధ్యంలో జమ్మలమడుగు పట్టణంలోని పాత బస్టాండ్ కూడాలి వద్ద రాగానే ట్రాక్టర్లో ఉన్న జొన్నసప్ప లోడు పై నిప్పురవ్వలు పడి ఒక్కసారిగా మంటలు చిలరేగాయి. స్థానిక ప్రజలు వెంటనే చూసు కొని ట్రాక్టర్ డ్రైవర్‌కు అప్రమత్తం చేయగా వెంటనే ముద్దనూరు రోడ్డులోని అగ్నిమాపక కేంద్రం వద్దకు మంటలు చెలరేగిన ట్రాక్టర్ తీసుకువెళ్లారు. వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు తమ సిబ్బందితో ట్రాక్టర్ లో ఉన్న పశువుల మేత కాలిపోతుండగా నీటితో వెంటనే మంటలను అదుపు చేశారు. అలాగే ట్రాక్టర్ కూడా మంటలకు ఆహుతి కాకుండా కాపాడారు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# డిజిటల్ లావాదేవీల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలి

**కెనరా బ్యాంక్ ఐఎఫ్ఎస్సి వీరప్రసాద్**




ఖాజీపేట, మేజర్‌న్యూస్ : ఖాజిపేట మండలం. రావులపల్లి గ్రామంలో గురువారం రోజున డిజిటల్ లావాదేవీల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకొని అనునిత్యంఅప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆర్థిక నేరాలపై పొదుపుసంఘాలమహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ వారి సహకారంతో హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో, ఈ అవగాహన సదస్సు నిర్వహించడం నిర్వహించారు సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన నేపథ్యంలో ఆర్థిక నేరాలు ఎక్కువ అవుతున్నాయి అని ఆందోళన వ్యక్తపరిచారు. సైబర్ నేరాలు జరిగిన తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు తక్షణ ఫిర్యాదు చేయాలని , అలాగే స్థానిక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని తెలియజేశారు.గ్రామ సచివాలయ అనిమల్ హస్బండ్రి యమ్.శ్రీనివాసులు మాట్లాడుతూ అపరిచిత ఫోన్ కాల్స్ పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, ఓటీపీలను వ్యక్తిగత సమాచారం షేర్ చేయరాదని డిజిటల్ అరెస్ట్, వాట్సాప్ లింకులు, చిన్న పిల్లలు గేమ్ లాడుట, ఇటువంటి అన్ని విషయాలపైన జాగ్రత్తగా ఉండి సైబర్ నేరాలు అరికట్టాలని సూచించారు అనంతరం బి.ప్రసాద్ సి.ఎఫ్.ఏ మాట్లాడుతూ, ఆర్థిక నేరాల పట్ల సైబర్ క్రైమ్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగినప్పుడె వీటినిఅరికట్టగలమని, తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారాలు, ఫోన్ ద్వారా గాని వాట్సాప్ ద్వారా గాని తెలియచేయకూడదని, అటువంటిది ఏదైనా మీ దృష్టికి వచ్చినపుడు 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. డిజిటల్ లావాదేవీలు ,ఏటీఎంలు, ఏటీఎం పైన ఉన్నటువంటి నెంబర్లు, ఓటీపీ నెంబర్లు, పిన్ నెంబర్లు, ఫోన్ల ద్వారా ఇతరులకు తెలియజేయరాదు. అలాగే మన డబ్బు సైబర్ మోసాల ద్వారా పోయిన వెంటనే 48 గంటల లోపల ఫిర్యాదు చేసిన ఎడల తిరిగి వచ్చే అవకాశాలు ఉంటాయని తెలియజెసారు. అనంతరం హెడ్స్ సంస్థ అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్ నివారణపై తమ సంస్థ ద్వారా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ సందర్భంగా కళాజాత బృందం కె .ఎస్ రూరల్ మీడియా ప్రతినిధులు చక్కగా కళాజాత ద్వారా మహిళా సంఘాలను ఉపాధి హామీ కూలీలను గ్రామ ప్రజలను సైబర్ క్రైమ్స్ పైన అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు సచివాలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అనుమతులు లేకుండా నిర్మిస్తున్న మసీదు నిర్మాణాన్ని ఆపాలి

### పులివెందుల హిందూ జేఏసీ రెవెన్యూ అధికారులకు వినతిపత్రం



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో గల కదిరి రోడ్డులో అధికారుల నుంచి ఏటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న మసీదు నిర్మాణాన్ని అడ్డుకోవాలని పులివెందుల తాహసిల్దార్ నజీర్ అహ్మద్ కు గురువారం పట్టణంలోని హిందూ జేఏసీ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హిందూ జేఏసీ నాయకులు మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీ ఎర్రగుడి పల్లె గ్రామ పరిధిలోని సర్వే నెంటర్ 73/5 79/6 గల భూమిలో వేసిన 90 శాతం ప్లాట్లను హిందువులు కొన్నారని కొంతమంది వ్యక్తులు ఏటువంటి అనుమతులు లేకుండా ప్లాట్లల్లో మసీదు నిర్మాణం చేపట్టారని వారు అన్నారు. స్థానికంగా ఉన్నటువంటి 90 శాతం మంది ఆ మసీదు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్న మసీదును నిర్మిస్తున్నటువంటి వ్యక్తులు మిగతా ప్రజల అభిప్రాయాలను లెక్కచేయకుండా మసీదు నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న మసీదు నిర్మాణాన్ని నిలిపివేయాలంటూ తాహసిల్దార్ నజీర్ అహ్మద్ కు వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ శివాజీ సేన కడప జిల్లా అధ్యక్షుడు కోప్పల శ్రీనివాస్ రెడ్డి హిందూ జేఏసీ నాయకులు తుపాకుల సాగర్ లోకేష్ రిటైర్డ్ టీచర్ రాఘవరెడ్డి స్థానికులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాలు



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ నందు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ నరేష్ బాబు, ట్రైనీ డిఎస్పి భవాని గురువారం విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వాహనాల డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు జనసంచారంలో శబ్దాలు చేసుకుంటూ నిదానంగా పోవాలని, ముఖ్యంగా రోడ్డు ఇరువైపులా ఉన్న గుర్తులను చూసుకొని ప్రమాదకరవకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు, రోడ్డుపై నడుస్తూ వెళ్ళే వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైని డి.ఎస్.పి భవానీ, యర్రగుంట్ల సిఐ నరేష్ బాబు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# 15 వరకు బిసి రుణాలకు గడువు పెంపు

### కమిషనర్ పి.జగన్నాథం



కమలాపురం, మేజర్‌న్యూస్ : బీసీ రుణాలు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 15 వరకు గడువు పొడగించారని నగర కమిషనర్ పి.జగన్నాథం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కమలాపురం పట్టణం పరిధిలోని యావన్మంది బి.సి, ఇ.డబ్ల్యూ.ఎస్, ఇ.బి.సి మరియు కాపు (అనగా కాపు, బలిజ, తెలగ,ఒంటరి) కులములకు చెందిన లబ్దిదారులకు బ్యాంక్ అను సంధానంతో సబ్సిడీతో కూడిన రుణములకు సంబంధించి అర్హత కల్గిన లబ్ధిదారులు ఏపీఓబిఎంఎంఎస్ వెబ్సైట్ నందు అప్లై చేసుకునుటకు గడువు ఉందన్నారు గతంలో 12 వరకు ఉండేదని ఇప్పుడు 15వరకు గడువు పొడిగించబడినదని . కావున పట్టణ పరిధిలోని అర్హత కలిగిన అభ్యర్థులందరూ ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.

# చిలుకూరి బాలాజీ అర్చకుని పై దాడిని ఖండిస్తున్నాం

### ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమైక్య కడప జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ శర్మ



బద్వేల్, మేజర్‌న్యూస్: ఇటీవల కాలంలో చిలకలూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమైక్య కడప జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ శర్మ తెలిపారు. ఈ సంఘటన జరిగిన పట్ల చూస్తుంటే హిందూ సమాజనికి చాలా అవమానుషమని చిలకలూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు అనునిత్యం దైవసేవలో పాల్గొంటూ దేశంలోని ప్రజలు సస్యశ్యామలంగా ఉండాలని వేదమంత్రాలతో పూజలు నిర్వహించే పురోహితులపై ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం చాలా బాధాకరం అన్నారు.సర్వేజనా సుఖినోభవంతు అని ఆశీర్వదించే అర్చకులపైన హింస పూర్వకంగా దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని నిత్యం చిలకలూరి బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు స్వామివారి సేవలో హిందూ ధర్మం తెలుగువారి సంస్కృత సాంప్రదాయాలు ఆధ్యాత్మిక పెంపొంది కృషి చేస్తున్న శ్రీ చిలకలూరి బాలాజీ దేవస్థాన అర్చకులపై రంగరాజన్ పై దాడి చేయడం దురదృష్టకరమని ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిందితుని కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమైక్య కడప జిల్లా తరఫున డిమాండ్ చేస్తున్నామని. రాబోయే కాలంలో పురోహితం నిర్వహించే అదే విధంగా బ్రాహ్మణులపై హిందూతత్వంపై దాడి చేసే వారిపై తగిన గుణపాఠం చెబుదామని ఆయన హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రతి ఒక్కరు సమైక్యంగా పోరాడి ఎదుర్కోవాలని ఆయన కోరారు.

# పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

### ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా

### పిఎం శ్రీ కేంద్రియ విద్యాలయ విధ్యార్థులకు పలు నిర్దేశిక సూచనలు



వేంపల్లె, మేజర్‌న్యూస్: పట్టుదల, ఆత్మవిశ్వాసంతో విద్యార్థి దశ నుంచే ముందుకెళ్లాలని, అనుకున్న లక్ష్యాన్ని అధిరోహించాలని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. గురువారం ట్రిపుల్ ఐటికీ కడప పిఎం శ్రీ కేంద్రియ విద్యాలయ ఉపాధ్యాయులు, విద్యార్థులు సందర్శించారు. ముందుగా వీరికి డైరెక్టర్‌తో పాటు పరిపాలనాధికారి రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ స్వాగతం పలికారు. చిన్న వయసులోనే చదవు పట్ల శ్రద్ధ చూపడం, పెద్ద పెద్ద కళాశాలల్లో స్థానం సంపాదించుకునే విషయాలపై మెళకువలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్రియ విద్యాలయ ఉపాధ్యాయులు సత్యప్రసాద్, రాజేశ్వరి, నూర్జహాన్, కస్తూరి, ప్రతిమ, చంద్రిక, శ్రీలత, రమేష్, గంగరాజు, ఫయాజ్ పాల్గొన్నారు.

# రైతులకు యూరియా తెప్పించండి సారూ..



వేంపల్లె మేజర్‌న్యూస్: వేంపల్లి మండల వ్యాప్తంగా అన్ని ఫెర్టిలైజర్ షాపుల్లో యూరియా అడుగుతే లేదంటున్నారని వ్యవసాయ అధికారులు స్పందించి రైతులకు త్వరగా యూరియాను తెప్పించాలని వేంపల్లి, ఇడుపులపాయ, వీరన్న గట్టుపల్లి, కుమ్మరాం పల్లె గ్రామాల రైతులు కోరుతున్నారు. కొన్ని ఫర్టిలైజర్ షాపుల్లో పాస్పెట్ తీసుకుంటేనే యూరియా ఇస్తామని చెబుతున్నారని రైతులు వాపోతున్నారు. రైతులకు ఏది అవసరం అయితే అది తీసుకుంటారని వాళ్లు చెప్పినట్లు తీసుకోవాలని చెప్పడం మంచి పద్ధతి కాదన్నారు. గ్రామ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. ఖరీఫ్ సీజన్లో వరి రైతులకు యూరియా ఎంతో అవసరం అని చెబుతున్నారు. కూటమి ప్రభుత్వంలో ఇలా రైతులను ఇబ్బందులకు గురి చేస్తే తగిన మూల్యం చెల్లిస్తారని తెలిపారు.

# ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ పథకం



వేముల, మేజర్‌న్యూస్: వేముల మండలంలోని స్థానిక వేముల కొత్తపల్లి లో గ్రామ సమైక్య కార్యవర్గ సమావేశాన్ని నాగ సుధా అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు హాజరయ్యారు,అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ పథకం ద్వారా స్వయం సహాయక సంఘం సభ్యులు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ కొత్తగా ఏర్పాటు లేదా ఉన్న యూనిట్ ను మెరుగుపరచు కొనుటకు ప్రాజెక్టు విలువలో 35% సబ్సిడీ రుణాలను మంజూరు పైన అవగాహనా కల్పించారు.ఆహార పదార్థాలు ప్రాసెస్ చేయబడి ప్యాకింగ్ ద్వారా నిల్వ ఉంచదగినవి యూనిట్స్ కి రుణాలు మంజూరు చేస్తారని తెలిపారు. పప్పు దినుసులు అప్పడాల తయారీ స్నాక్స్ తయారీ పాలను ప్రాసెస్ చేయడం ద్వారా తయారు చేయబడిన పన్నీర్ నెయ్యి మజ్జిగ ప్యాకింగ్ చేయబడినవి ఫ్రూట్స్, వెజిటబుల్స్ ప్రాసెస్ చేయడం ద్వారా తయారు కాబడిన ఊరగాయలు స్నాక్స్ ఫుడ్, ఆయిల్ సీడ్ ప్రాసెసింగ్ చేయడం ద్వారా గ్రౌండ్నట్ ఆయిల్ మస్టర్డ్ ఆయిల్ సోయాబీన్,సన్ ఫ్లవర్ ఆయిల్ మొదలుగునవి ఫిష్ అండ్ ఫిష్ పికెల్,ఫ్రోజెన్ మీట్ డిహైడ్రేట్ మీట్ పికిల్స్ మైనర్ ఫారెస్ట్ ప్రోడక్ట్ ప్రొడ్యూస్ తేనె మొదలైనవి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ గా గుర్తించబడిన విని తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన వారు డ్వాక్రా సంఘ సభ్యులు మండల మహిళా సమాఖ్య కార్యాలయం లో సంప్రదించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమం లో వెలుగు కమ్యూనిటీ కో ఆర్డినేటర్ నాగేశ్వరి, గ్రామసమాఖ్య అసిస్టెంట్ భవాని , గ్రామ సమాఖ్య లీడర్లు డ్వాక్రా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు ఎస్సై ఘన మద్దిలేటి



కలసపాడు, మేజర్ న్యూస్: కలసపాడు లోని స్థానిక మూడు రోడ్ల కూడలిలో గురువారం సాయంత్రం కలసపాడు ఎస్సై ఘన మద్దిలేటి వాహనాలను తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు పంపుతామని అదేవిధంగా ప్రతి ఒక్కరూ లైసెన్సు తప్పనిసరి అని హెల్మెట్ కచ్చితంగా వినియోగించుకోవాలని త్రిపుల్ రైటింగ్ నిర్వహించకూడదని అదేవిధంగా పిల్లలకు వాహనాలను ఇవ్వకూడదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగార్జున కానిస్టేబుల్ భాస్కర్ సెట్టెం శీనుసుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారిమఠం పిహెచ్సిలో ఇద్దరు ఏఎన్ఎంలకు ప్రమోషన్



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారిమఠం పీహెచ్సీలో ఇద్దరు ఏఎన్ఎంలకు ప్రమోషన్ వచ్చినట్లు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మల్లేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం పిహెచ్సి పరిధిలోని సోమిరెడ్డిపల్లె గ్రామ సచివాలయం 1 లో మూడవ గ్రేడ్ ఏఎన్ఎం గా పనిచేయుచున్న వీరజ్యోత్స్నను ,ఒకటవ ఏ ఎన్ ఎం గా,అలాగే సోమిరెడ్డి పల్లె 3 సచివాలయంలో మూడవ గ్రేడ్ ఏఎన్ఎం గా పనిచేస్తున్న విజయలక్ష్మిని ఒకటవ గ్రేడ్‌గా ఎంపిహెచ్ ఏ (ఎఫ్) ప్రమోషన్ కల్పిస్తూ ఇదే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మల్లేపల్లి సబ్ సెంటర్ కు వీరజోష్ణను, డి.నేలటూరు సబ్ సెంటర్ కు ఇటుకల విజయలక్ష్మి ని బదిలీ చేసి వర్క్ అలాట్మెంట్ చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

# మహిళా అభివృద్ధికి, సాధికారతకు కృషి చేయాలి

### ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం సరోజిని నాయుడు చిత్రపటానికి నివాళులు



వేంపల్లె, మేజర్‌న్యూస్: మహిళా అభివృద్ధికి, సాధికారతకు కృషి చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ నాగలక్ష్మిదేవి అన్నారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ఆ కళాశాల ప్రాంగణంలో స్వాతంత్ర్య సమర యోధురాలు సరోజిని నాయుడు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా గవర్నర్ సరోజిని నాయుడు యావత్ మహిళా లోకానికి ఆదర్శమన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో పాత్ర, సాహిత్య రంగంలో ఆమె చేసిన కృషి గురించి వివరించారు. అలాగే ఆమె రచించిన గ్రంథాల్లో ద గోల్డెన్ థ్రేషోల్డ్, బ్రోకెన్ వింగ్స్ లు నైటింగేల్ ఆఫ్ ఇండియా గా పిలవడానికి కారణమైనట్లు వెల్లడించారు. అంతేకాకుండా కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్ మాట్లాడుతూ నేటి మహిళలు వివిధ రంగాల్లో పేరు సంపాదిస్తున్నారంటే, ఝాన్సీ లక్ష్మీబాయి, సావిత్రిబాయి పూలే, సరోజిని నాయుడు వంటి మహిళా మణుల ఆదర్శమని పేర్కొన్నారు. అధ్యాపకులు గంగాధర్, మాధవరావు, కేశమ్మ, రేష్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య జెండర్ కమిటీ సభ్యుల సమావేశము



వేముల, మేజర్ న్యూస్: వేముల మండలం లోని స్థానిక వేముల మండలం వేముల మండల మహిళా సమాఖ్య జెండర్ కమిటీ సభ్యుల సమావేశము ను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమము లో కుమారి మాట్లాడుతూ సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న వివక్షతకు చట్టం పరిధిలో చాలా పరిష్కారమార్గాలు ఉన్నాయని రాజ్యాంగం తోనే సమాధానం అనే అవగాహనతో మహిళలు ధైర్యంగా ముందుకు వెళ్లాలని చట్టం ముందు అందరూ సమానమే అనే భారత రాజ్యాంగ కల్పించిన హక్కులు వినియోగించుకోవాలని సూచించారు.ప్రస్తుతం సమాజంలో మహిళల పట్ల గృహహింస వరకట్న వేధింపులు సైబర్ క్రైమ్స్ బాధితుల సంఖ్య పెరుగుతుందని, నిరంతరం అప్రమత్తం అవగాహనే మార్గమని సూచించారు. బాలికల ఈవ్ టీజింగ్ తగ్గుదల పట్టాలి అంటే బాలబాలికల పెంపకంలో తల్లిదండ్రులు వివక్షత చూపకూడదని సూచించారు.కమిటీ సభ్యులు మాట్లాడుతూ సమాజంలో మానవ హక్కుల పైన మహిళా చట్టాల పైన అవగాహన పెంచుకోవాల్సిన సమయం ఆసన్నమైనదని వివరించారు.అనంతరం వేముల మండల మహిళా సమాఖ్య వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ వేముల మండల వ్యాప్తంగా డ్వాక్రా మహిళలకు లింగ ఆధారిత వివక్షతకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం,మండలంలో మహిళల పైన జరిగే అన్యాయాలను మరియు లింగ వివక్షత కార్యక్రమాలను, బాల్య వివాహాలు నిర్మూలన, బాలకార్మికులు లేని సమాజం కోసం డ్వాక్రా సంఘం లో జెండర్ పాయింట్ పర్సన్, గ్రామ సమాఖ్య లో జెండర్ కమిటీ, మండల మహిళా సమాఖ్య లో జెండర్ కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. మండల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రతి గురువారం నిర్వహించే జెండర్ రిసోర్స్ సెంటర్ కు మహిళలు సమస్యలు తెలపడం ద్వారా సమస్యకు పరిష్కారము కనుగొంటారని సూచించారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ కో ఆర్డినేటర్ లు నాగేశ్వరి, జ్యోతి, జయపాల్, గంగరాజు, హరికృష్ణ, మండల సమాఖ్య జెండర్ కమిటీ ప్రతినిధులు డ్వాక్రా మహిళలకు తదితరులు పాల్గొన్నారు.

# సొంత భూమి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని ఇప్పట్ల రైతు సేవా కేంద్ర పరిధిలోని ఏఈ ఓ,జి. హరిశిల్ప మాట్లాడుతూ ఇప్పట్ల రైతు సేవ కేంద్రంలో ఉన్న గ్రామాలు ఇప్పట్ల, అంబకపల్లి, వడ్లవానిపల్లి, హీరోజి పురం నర్సింగరావు పల్లె, ఈ ఐదు రెవెన్యూ గ్రామాల రైతులందరూ ఇప్పట్లలో గల రైతు సేవ కేంద్రం వద్దకు వచ్చి తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ సంఖ్య చేయించుకోవాలని ఆమె అన్నారు. భూమి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకుంటేనే రైతు పథకాలు వర్తిస్తాయని అన్నారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, ఇన్పుట్ సబ్సిడీ,ఇన్సూరెన్స్ పథకాలు, తదితర ప్రభుత్వ పథకాలు రైతుకు అందుతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి రైతులు పాల్గొన్నారు

## వంక పోరంబోకు, వాగు పోరంబోకు భూములు కబ్జా చేసిన పట్టించుకోని అధికారులు



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలం ఎగువ తంబళ్లపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని అయ్యావారి పల్లె గ్రామ పొలం సర్వే నంబర్ లో 82 ఎకరాలు భూమి ని చదును చేసుకునేందుకు ఎన్నో ఆవస్తలు పడి అతి పెద్ద వృక్షాలాను, రాళ్లు రప్పలు తొలగించుకొని వేలా ది రూపాయలు ఖర్చు చేసి భూమిని చదును చేసుకున్న , మా భూముల ను ఆక్రమించుకొని భూములను దళితులకు దక్కకుండా చేసేందుకు రాజకీయ నాయకులు అధికారులు కుట్ర పన్ని దళితులు పట్ల వివక్షత చూపిస్తు భూస్వాములు, పేదలమైన మాకు ఒక న్యాయం, భూస్వాములైన అగ్రకులాలకు ఒక న్యాయమా అంటూ సింగరాయ పల్లె గ్రామ దళితులుఅవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు పేదలకు న్యాయం చేయాలని అధికారుల చుట్టూ తిరుగుతూ మాకు న్యాయం చేయాలని రెవిన్యూ అదికారులుచుట్టూ తిరుగుతూ ఉన్నప్పటికీ దబ్బున్న వారికి అగ్రకులాల వారికి దళితుల భూములను కట్టబెట్టేందుకు రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవడం జరిగిందని మా భూముల ను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నం చేస్తే సహించేది లేదని, దళిత వర్గాల భూముల పై పెత్తనం చెలాయిస్తుండటం మా భూములను దౌర్జన్యంగా ఆక్రమించు కొని పేద దళితుల పట్ల ఇంత వివక్షత చూపిస్తున్న రెవిన్యూ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి దళిత రైతులకు స్థానిక దళితులకు న్యాయం చేయాలని అధికారుల ను కోరారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో మా భూమి పై జిల్లా రాష్ట్ర ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్లి మా భూములను కాపాడు కుంటామని దళిత రైతులు పేర్కొన్నారు.

# వరలక్ష్మి మరణించిన కేసులో ఇద్దరు అరెస్టు

చాపాడు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎదురూరు రాజుపాలెం గ్రామనివాసి జాకట వరలక్ష్మి (28) ఫిబ్రవరి 7వ తేదీన ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించడం జరిగింది. ఆమె మరణం పైన వరలక్ష్మి అన్నయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు చాపాడు పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ కేసుకు సంబంధించి వరలక్ష్మి భర్త శ్రీకాంత్ తండ్రి ప్రతాప్, ఎస్సీ మాల, అత్త లక్ష్మమ్మలను గురువారం చాపాడు పోలీసులు అరెస్టు చేసి శ్రీకాంత్ ను రిమాండ్ కు పంపారు.వరలక్ష్మి అత్త లక్ష్మమ్మను చిన్నపిల్లలు ఉన్న కారణంగా కోర్టు ఆదేశాల మేరకు స్టేషన్ బెయిల్ ఇచ్చి ఇంటికి పంపడం జరిగిందని చాపాడు ఎస్ఐ చిన్న పెద్దయ్య తెలిపారు.

# రాయచోటి వేంపల్లి రోడ్డు పనులను అడ్డుకుంటాం

### సునీల్ ఇన్ఫ్రా అధినేత సుందరం



చక్రాయపేట మేజర్ న్యూస్: వేంపల్లి– రాయచోటి నేషనల్ హైవే నిర్మాణ పనులను అడ్డుకుంటామని అక్కడ పని చేస్తున్న సునీల్ ఇన్ఫ్ర కంపెనీ యాజమాన్యం మరియు ఎస్ ఆర్ కే సిబ్బంది హెచ్చరించారు.ఎస్ ఆర్ కే కన్స్ట్రక్షన్ 230 కోట్లకు కాంట్రాక్ట్ ను దక్కించుకుంది.వారి నుండి సబ్ కాంట్రాక్ట్ వర్క్ చేస్తున్న సునీల్ ఇన్ఫ్రా కంపెనీకి 1.75 లక్షలు,కంపెనీ సిబ్బంది కి మరో 2 కోట్లు దాదాపు 3.50 కోటి రావాలని సునీల్ ఇన్ఫ్రా కంపెనీ కాంట్రాక్టర్ సుందరం ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్ ఆర్ కె కన్స్ట్రక్షన్ ఎండి రవికుమార్ సబ్ కాంట్రాక్ట్ ఇచ్చిన రెండు సంవత్సరాలు గా రోడ్డుపనులు ఆగిపోయాయని .పలు కంపెనీలకు సబ్ కాంట్రాక్ట్ ఇచ్చి ఎస్ ఆర్ కే కంపెనీ మాతో పనులు చేయించుకుందని సునీల్ ఇన్ఫ్రా కంపెనీ కాంట్రాక్టర్ సుందరం అన్నారు. తాజాగా వారు మోడరన్ కంపెనీ కి సబ్ కాంట్రాక్ట్ పనులను అప్పజెప్పి బిల్లులు పెట్టకుంటున్నారని మేము చేసిన పనులకు వారు బిల్లులు పెట్టకొని మాకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.ఎస్ ఆర్ కే లో పనిచేస్తున్న సిబ్బందికి కూడా జీతాలు ఇవ్వలేదని వారితో పాటు మా డబ్బులు మాకు చెల్లించిరోడ్డు పనులు చేసుకోవాలనీ లేదంటే పనులు ఆపేస్తం అని అటు ఎస్ ఆర్ కే సిబ్బంది తో పాటు సునీల్ ఇన్ఫ్రా కంపెనీ అధినేత డిమాండ్ చేశారు. దీనిపైన స్పందించకపోతే రోడ్డు పనులను అడ్డుక్కొని నిరాహార దీక్ష చేస్తామని అన్నారు. స్థానికంగా ఉన్నటువంటి రాజకీయ నాయకులు ఉదయం నుండి ఫోన్లు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని నాకు ప్రాణహాని ఉందని సుందరం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జోక్యం చూసుకొని తమ డబ్బు తమకు ఇప్పించాలని ఆయన కోరారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తాం

### డిప్యూటీ డిఎంహెచ్ఓ మల్లేష్



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: బ్రహ్మంగారిమఠం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు తన వంతు కృషి చేస్తానని డిప్యూటీ డిఎంహెచ్ఓ మల్లేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారి దర్శనానికి వచ్చే భక్తులు అలాగే చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలకు మా ఆరోగ్య కేంద్రంలో రోగులకు కోసం 24 గంటలు వైద్య సిబ్బంది వుంటారని వచ్చిన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని రోగి తీవ్రతను బట్టి కడప రిమ్స్ పంపుతామన్నారు. అనంతరం అదనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నూతన భవనాన్ని కేటాయించడంతో జరుగుతున్న పనులను పరిశీలించారు,అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూడు రకాల వైద్య సేవలను అందించేందుకు తాను కృషి చేస్తున్నామన గర్భిణీ స్త్రీలకు కానుపులను చేసేందుకు సిబ్బంది ద్వారా సిద్ధం చేశామన్నారు. అదేవిధంగా, లెప్రసీ, టీబీ వ్యాధికి సంబంధించిన పరీక్షలు చేయడం జరుగుతుందని ప్రజలు సేవలను వినియోగించుకునే విధంగా చూడాలన్నారు.

## శ్రీరంగనాధుని సేవలో ఆర్యవైశ్యులు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలో శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతుండగా గురువారం శ్రీరంగనాధుని సేవలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో అనుబంధ సంఘాల సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీరంగనాధుడు శేష వాహనంపై ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనముగా భక్తులు స్వామివారి దర్శించుకుని విశేష పూజలు నిర్వహించి తమ మొక్కులను చెల్లించుకున్నారు సాయంకాలం స్వామివారి కృప విగ్రహాన్ని శేష వాహనంపై పులివెందుల ప్రధానార్చకులు రాజేష్ శర్మ మరియు ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొని నిర్వహించి హాజరైన భక్త జనానికి తీర్థ ప్రసాదాలు అందజేశారు

# ఉపాధి హామీ పథకంలో రూ. 15 లక్షలు స్వాహా

### రాత్రికి రాత్రే ఫీల్డ్ అసిస్టెంట్ రాజీనామా

### ఫీల్డ్ అసిస్టెంట్‌ను రాజీనామా చేయించి, టెక్నికల్ అసిస్టెంట్‌ను కాపాడుతున్న అధికారులు

### తప్పు చేసినా వారిపై కేసులు నమోదు లేవా?




కాశినాయన, మేజర్‌న్యూస్: శ్రీ అవధూత కాశినాయన మండలం గొంటువారిపల్లె పంచాయతీ నందు ఉపాధి హామీ పథకంలో లక్షల రూపాయలు స్వాహా జరిగినట్లు గ్రామస్తులు సోషియల్ ఆడిట్ బృందానికి ఫిర్యాదు చేశారు. సోషల్ ఆడిట్ బృందం జరిపిన విచారణ నందు నిజాలు బయటపడ్డాయి. ఆడిట్ నందు రేఖలగడ్డ రామచంద్రయ్యకు పండ్ల తోటల పెంపకం అధికారులు మంజూరు చేశారు. అతని పొలం నందు ఎటువంటి పనులు చేయకుండానే గుంతలు తవ్వడం, మొక్కలు నాటడం మెయింటెనెన్స్ బిల్లులు పెట్టుకుని ఫీల్డ్ అసిస్టెంట్ టెక్నికల్ అసిస్టెంట్ అవినీతికి పాల్పడ్డారు. అదే గ్రామంలో లేనటువంటి సంబోజీ రమణయ్య పేరు మీద పండ్ల తోటల పెంపకం శాంక్షన్ చేసి వీరే బిల్లులు చేసు కొని అవినీతికి పాల్పడ్డారు. పూల వెంకటమ్మ కు నిమ్మతోట, మామిడి శాంక్షన్ చేసి తమకు చెందాల్సిన బిల్లులను వేరే వెండర్కు దారి మళ్లించి వీరు డ్రా చేసుకున్నారు. పై విషయాలను సోషల్ ఆడిట్ బృందం విచారణ చేసి గ్రామసభ నందు పై విషయాలను డిఆర్పి చదవడం జరిగింది. ఈ పంచాయతీ నందు అవినీతికి పాల్పడిన టిఏను సేవ్ చేయడానికి ఫీల్డ్ అసిస్టెంట్ ను రాత్రికి రాత్రే రాజీనామా చేపించి, అవినీతి పాయింట్లను జరగబోయే ఓపెన్ ఫారం పిడి ముందు చదవకుండా డ్రాప్ చేయాలని ఆడిట్ బృందానికి కొందరు రాజకీయ నాయకులు హుకుం జారీ చేశారు. టెక్నికల్ అసిస్టెంట్ ఇక్కడే కాకుండా ఎక్కడా పనిచేసిన ప్రతి మండలంలో ఆయన అవినీతి అక్రమాలు చాలా ఉన్నాయి బహిరంగంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇతను పనిచేసిన పోరుమామిళ్ల మండలం నందు ప్రతి పంచాయతీ లో నెలకు నాకు లక్ష రూపాయలు ఇవ్వండి పంచాయతీ నందు మీరు ఎటువంటి పనులు చేయకపోయినా మీకు వారానికి 2000 రూపాయలు కూలీలకు వేస్తాను అని పలు గ్రామ పంచాయతీ లలో అవినీతికి పాల్పడ్డారని అతనిపై ఆరోపణలు ఉన్నాయి. ఇంతటి అవినీతికి పాల్పడుతున్న టెక్నికల్ అసిస్టెంట్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# డ్వామా సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం..!

### సాయంత్రంలోగా కలెక్టరేట్‌కి రావాలని ఆదేశం..




బి.కోడూరు, మేజర్‌న్యూస్: వాటర్ షెడ్ సిబ్బందిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు గురువారం మండల పరిధిలోని పేదుల్లపల్లె వాటర్ షెడ్ పనులను గురువారం పరిశీలించారు. వాటర్షెడ్ సిబ్బంది తగిన సమాచారం తీసుకు రాకపోవడంతో సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. ఆయన సాయంత్రం లోగా రికార్డులతో తమ చాంబర్లో కలవాలని వాటర్ షెడ్ సిబ్బందిని ఆదేశించారు ఇప్పటివరకు జరిగిన నీటి కుంటలు పనులను పిడి ఆదిశేషారెడ్డితో కలిసి పరిశీలించారు పెదుళ్ల పల్లె పల్లెగ్రామాన్ని హార్టికల్చర్ గ్రామంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆయన ఆదేశించారు. హార్టికల్చర్ సాగు చేసేలా రైతులను ప్రోత్స హించాలని తెలిపారు. గ్రామానికి వెళ్లే తారు రోడ్డు పాడైపోయిందని మరమ్మతులు చేయించాలని డ్రైనేజీ సమస్య తీర్చాలని కలెక్టర్ కు గ్రామస్తులు విన్నవించారు. స్పందించిన కలెక్టర్ త్వరలోనే రోడ్డు డ్రైనేజీ సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారు. మండల టిడిపి నాయకులు రామచంద్రారెడ్డి రామ్మోహన్ రెడ్డి భూ అక్రమాలపై వివరాలతో సహా కలెక్టరుకు.ఫిర్యాదు చేశారు. మండలంలోనిఆక్రమిత భూములు ఎవ ఎవరు స్వాధీనంలో ఉన్నాయో నివేదిక పంపాలని రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు. అనంతరము ఐత్రం పేట గ్రామం వద్ద పలువురు బడా నేతలు ఆక్రమించిన భూములను పరిశీలించారు. పిడి ఆదిశేషారెడ్డి ఆర్‌డిఓ చంద్రమోహన్ తహసిల్దార్ నాయక్ డ్వామా సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధానికి వ్యాపారస్తులు సహకరించండి

### నగర కమిషనర్ పి. జగన్నాథం



కమలాపురం మేజర్ న్యూస్ : మార్చి నెల 1 వ తేదీ నుంచి చేపట్టిన ప్లాస్టిక్ నిషేధానికి వ్యాపారులు వినియోగదారులు స్వచ్ఛందంగా సహకరించాలని మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ తెలిపారు. గురువారం స్థానిక 2వ వార్డు సచివాలయంలో దుకాణదారులు, వ్యాపార సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్లాస్టిక్ వాడకంతో అనేక దుష్ప్రభావాలు భావాలు కలుగుతాయని, ఆ భూతాన్ని తరిమి కొట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా జూట్ బ్యాగులు, పేపర్ కవర్లు, గ్లాసులు వినియోగించాలన్నారు. ముఖ్యముగా వ్యాపార సంస్థల ప్రతినిధుల సహకారం ఉంటే ప్లాస్టిక్ ను సంపూర్ణంగా నిషేదిస్తామన్నారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు ప్లేట్లు విక్రయిస్తే జరిమానా తో పాటు కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. అలా కాకుండా మనమంతా కలిసి అవగాహన కల్పించి ప్లాస్టిక్ ను నిషేధిస్తామని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సహకరించాలన్నారు. అలాగే పతి దుకాణదారుడు తన షాప్ బయట ప్లాస్టిక్ నిషేధముకు సంబంధించిన బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో వ్యాపార సంస్థల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గర్రె వారి వివాహ వేడుకకు హాజరైన ముక్కా సాయి వికాస్ రెడ్డి



రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరుకు చెందిన వసంత, సత్యనారాయణ కుమారుడు అఖిల్ రిసెప్షన్ వేడుకకు తిరుపతిలో గంగారం ఫంక్షన్ హాల్ కి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయుకులు మరియు స్నేహితులు ఆర్యవైశ్య యూత్ స్టార్ కొప్పురపు అరవింద్, మనోజ్, నిఖిల్, మణికంఠ, సాయి, గేర్ర మహేష్ ,సత్యనారాయణ, పువాటు రాజా మొదలగువారు శుభాకాంక్షలు తెలిపారు.

# బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా బందెల గౌతమ్‌కుమార్

### నిబద్ధత,అంకితభావానికి దక్కిన గౌరవం-శుభాకాంక్షలు తెలిపిన పట్టణ ప్రముఖులు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : బహుజన్ సమాజ్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నమయ్యజిల్లా,మదనపల్లె పట్టణానికి చెందిన బందెల గౌతమ్‌కుమార్‌ను పార్టీ అధిష్టానం నియమించింది.విద్యార్థి నాయకుడిగా ప్రస్థానం ప్రారంభించిన బందెల గౌతమ్ కుమార్,ప్రజాసంఘాల నాయకుడు నుంచి అంచెలంచెలుగా జాతీయపార్టీ అయిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడి స్థాయికి ఎదిగారు.బెహన్ మాయావతి ప్రధానమంత్రి కావాలన్న లక్ష్యమే గౌతంను రాష్ట్ర అధ్యక్షులుగా చేసింది.కష్టపడే తత్వం, పట్టుదల, ధైర్యం, మంచితనం, పోరాట పటిమ, నాయకత్వ లక్షణాలు అతడికి కలిసొచ్చిన అంశాలు. మదనపల్లె నుంచి 40 ఏళ్ల వయస్సులో జాతీయపార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపికైన ఏకైక వ్యక్తి బందెల గౌతమ్‌కుమార్ కావడం విశేషం.సాధారణ మధ్యతరగతి కుటుంబానికి చెందిన బందెల గౌతమ్‌కుమార్ బీఎస్సీ,ఎంబీఏ చదివారు. 17 ఏళ్ల వయస్సులో విద్యార్థిసంఘ నాయకుడిగా పోరాట ప్రస్థానాన్ని ప్రారంభించారు. తర్వాత భారతీయ అంబేద్కర్ సేన(బాస్) వ్యవస్థాపక అధ్యక్షులు పీటీఎం శివప్రసాద్ అనుచరుడిగా పనిచేస్తూ ఆ సంస్థలో ఉమ్మడి చిత్తూరుజిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు.2014లో అంబేద్కర్ యువసేనను స్థాపించి వ్యవస్థాపక అధ్యక్షుడిగా ప్రజా,ఉద్యోగుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశారు.2017 సెప్టెంబర్ 17న మహాత్మా జ్యోతిరావుపూలే,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,కాన్షీరామ్, బెహన్ మాయావతి భావజాలంతో పనిచేస్తున్న బహుజన్ సమాజ్‌పార్టీ పార్టీ సిద్ధాంతాలకు,ఆశయాలకు ఆకర్షితుడై కార్యకర్తగా చేరారు.2019 జూన్‌లో బీఎస్పీ రాష్ట్ర కోశాధికారిగా,సెప్టెంబర్ 17 తర్వాత రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేశారు. మదనపల్లె జిల్లాసాధన,బీటీ కళాశాలను ప్రభుత్వపరం,బీటీ యూనివర్శిటీ తదితర ఉద్యమాల్లో కీలక భూమిక పోషించాడు.రోహిత్ వేముల ఉదంతంపై తీవ్రంగా స్పందించారు.గౌతమ్‌లోని పోరాటపటిమ, పార్టీకి విధేయత, అంకితభావాన్ని గమనించిన బహుజన్ సమాజ్‌పార్టీ అధినాయకత్వం అతడిని రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక చేసింది.భారత రాజ్యాంగాన్ని మేనిఫెస్టోగా కలిగిన ఏకైక పార్టీ బీఎస్పీ ఓటు ఒక పోరాట సాధనం,దాన్ని అమ్ముకోవడం తమను తాము అమ్ముకోవడమేనని,బహుజనులు ఓటును పదునైన ఆయుధంగా వాడి అధికారంలోకి రావాలన్నది బీఎస్పీ సిద్ధాంతం.బహుజన సమాజ నిర్మాణమే కర్తవ్యంగా పనిచేస్తున్న బెహన్.మాయావతి ప్రధాని అయితే,బలహీన,పీడిత వర్గాలకు రాజ్యాధికారం లభిస్తుందినా శక్తి,సామర్థ్యాలపై నమ్మకంతో బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహన్.మాయావతి,బీఎస్పీ జాతీయకన్వీనర్ ఆకాష్ ఆనంద్,రాజ్యసభ సభ్యులు,బీఎస్పీ జాతీయ కో-ఆర్డినేటర్ రాంజీ గౌతమ్‌లు తనకు అత్యంత కీలకమైన అధ్యక్ష బాధ్యతలు అప్పగించారని,ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు.రాష్ట్రంలో తనకంటే సీనియర్లు,మేధావులు పార్టీకి వెన్నుదన్నుగా ఉన్నారని,వారందరి సూచనలతో బీఎస్పీని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

# నేడు వేంపల్లికి రానున్న బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి

### వృషభచలేశ్వర స్వామి కొండపైకి రోడ్డుకు శంకుస్థాపన చేయనున్న బీటెక్



వేంపల్లి మేజర్ న్యూస్: పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి వేంపల్లికు రానున్నారు. స్థానికంగా ఉన్న ఎద్దుల కొండ వృషభ చలేశ్వర స్వామి ఆలయానికి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వేంపల్లి తెలుగుదేశం నాయకులు ఓ ప్రకటనలో తెలిపారు.అనంతరం కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకొని వారి బాగోగులను అడిగి తెలుసుకోనున్నారు

# అదానీ,మోడీ, ట్రంప్‌లది అనైతిక బంధం

### మోడీకి భారతమాత కంటే అదానీనే ముఖ్యం
### ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,




కడప సిటీ, మేజర్‌న్యూస్ : అవినీతి చక్రవర్తి అదానీ, మోడీ, ట్రంప్‌లది అనైతిక బంధమని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విమర్శించారు. గురువారం కడప కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ భారత మాత కంటే, భారత జాతి కంటే, భారత దేశం కంటే ప్రధాని మోడీకి అదానీనే ముఖ్యమని తేలిపోయిందన్నారు. గౌతం అదానీ నరేంద్ర మోడీ ఆత్మ అని స్పష్టమయిందైన్నారు. అదానీ కోసం మోడీ దేశ పరువు ప్రతిష్టలను తాకట్టు పెడతారని తెలిసి పోయిందని, చట్ట విరుద్ధంగా అమెరికాలో ప్రవేశించిన నివసిస్తున్న 104 మంది భారతీయులను తిరిగి భారత్‌కు పంపేందుకు అమెరికా అధికారులు వ్యవహరించిన తీరు గర్హనీయం, అమానుషమని, చేతులకు సంకెళ్లు వేసి, కాళ్ళకు గొలుసులు కట్టి సైనిక రవాణా విమానంలో పశువుల కంటే హీనంగా 104 మందిని 24 గంటల పాటు సుదీర్ఘ ప్రయాణం చేపించి అమృతసర్ విమానాశ్రయం లో ఈ నెల 5వ తేదీన వదలి వెళ్లారన్నారు. వీరు ఉగ్రవాదులు కాదని, బ్రతుకు దెరువు కోసం ఏజెంట్ల మోసానికి బలైరన్నారు. వీరి పట్ల వ్యవహరించిన తీరు సరైందికాదన్నారు.రాష్ట్ర సచివాలయం, అసెంబ్లీ ప్రస్తుతం 3వ జోన్ పరిధిలో వున్నాయని, అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర సచివాలయాన్ని, అసెంబ్లీని, ప్రభుత్వ శాఖల ప్రధాన కార్యాలయాలను, రాష్ట్ర స్థాయి కార్యాలయాలను జోనల్ పరిధినుండి తొలగించి ఫ్రీ జోన్ గా ప్రకటించాలన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా ఇదే విధంగా ఫ్రీ జోన్‌గా ప్రకటించడం జరిగిందన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైకాపా నాయకులు

### వివాహ వేడుకల్లో వైకాపా నాయకులు మాజీ ఎమ్మెల్యే- పట్టణ కన్వీనర్



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలోని శిల్పారామం కళ్యాణ మండపంలో గుండ్లూరి లలిత రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించగా ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి మరియు పులివెందుల వైకాపా పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డిలు ప్రత్యేక ఆహ్వానం మేరకు వివాహ వేడుకలు హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం జరిగిన వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన వైకాపా నాయకులు నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వివాహ బంధం విడదీయలేని బంధం నూతన వధూవరులకు తెలియ జేస్తూ ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో వెంకటరామిరెడ్డి ముదిగుబండల ఇంచార్జ్ నారాయణరెడ్డి ధర్మవరం వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన భూమిరెడ్డి ఉమాదేవి



పులివెందుల, మేజర్‌న్యూస్ : తొండూరు మండలం, బూచుపల్లి గ్రామానికి చెందిన కదిరి రవిశంకర్ రెడ్డి మేనకోడలు వివాహ వేడుకలకు ప్రత్యేక ఆహ్వానం మేరకు శాసనమండలి సభ్యులు శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి శ్రీమతి భూమిరెడ్డి ఉమాదేవి హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వచనాలు అందించారు. వాటిలో భాగంగా ఉమాదేవితో పలువురు ఆప్యాయంగా పలకరించి వారితో ముచ్చటించారు .ఈ కార్యక్రమంలో రవి శంకర్ రెడ్డి బంధుమిత్రులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారం వచ్చి 9 నెలలు అవుతున్న ఏ పాస్టరుకైన, చర్చికైనా నిధులు ఇచ్చారా..

### మాజీ హౌసింగ్ చైర్మన్ వై.వి.డేవిడ్



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : మాజీ హౌసింగ్ డైరెక్టర్ వై.వి డేవిడ్ గురువారం పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మై నార్టి సీబ్ ప్లాన్ పారదర్శకంగా అమలు చేసిన జగన్ మోహన్ రెడ్డి గత ప్రభుత్వం. లాక్‌డౌన్ కారణంగా దేవాలయాలు, చర్చులు, మసీదులలో మతపరమైన కార్య కలాపాలు నిలిచిపోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అర్చకులు, పాస్టర్లు, ఇమామ్, మౌజన్లలను ఆదుకున్నది గత ప్రభుత్వం.ఈ నేపథ్యంతో రాష్ట్ర వివత్తు నివారణ నిధి నుంచి అందరికీ ఒక విడత ఆర్థిక సహాయంగా రూ. 5000 చొప్పు న చెల్లించాలి కష్టకాలంలో ఆదుకున్నది గత ప్రభుత్వం. పాస్టర్లకి ఆర్థిక ఇబ్బందుల నుంచి ఊరట కల్పించింది జగన్ మోహన్ రెడ్డి. పాస్టర్లకు వివాహ రిజిస్టర్ లెసెన్స్ సచివాలయ స్థాయిలోనే అప్లికేషన్. సర్టిఫికెట్ డెలివరి అయ్యేలా సులభతరం చేశాం. పాస్టర్లకు మొట్టమొదటిగా రూ. 5వేల గౌరవవేతనం ఇచ్చారు. హెూలి ల్యాండ్ వెళ్ళే క్రిస్టియన్లకు సాయం చేశారు. వైయస్. ఆర్ బీమా అందించారు. పాస్టర్లకు జగనన్న కాలనీలల్లో ఇల్ల స్థలాలు, ఇల్ల నిర్మాణం కలుంచిన ఏకైక ప్రభుత్వం వైస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే అన్నారు. ప్రార్థనా స్థలాల నిర్వహణకు ప్రత్యేక నిధులు మరియు బరియల్ గ్రౌండ్ స్థలాల కేటాయింపు జరిగింది అని తెలిపారు.

## ఆప్కాస్‌ను రద్దు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం : సీఐటీయూ



జమ్మలమడుగు మేజర్‌న్యూస్: కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, ఉద్యోగులకు, కార్మిక, కర్షకులకు అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనాలు చేకూరుస్తామని బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలకు నష్టం కలిగించేలా తీసుకుంటున్న నిర్ణయాలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని సిఐటియు పట్టణ ఉపాధ్యక్షుడు ఏ.వినయ్ కుమార్ స్థానిక ప్రభుత్వాసుపత్రి ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ఆప్కాస్ ఉద్యోగస్తులతో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2008 నుండి అమలులో ఉన్న మినిమం టైమ్ స్కేల్ అమలు సరికాదంటూ కూటమి ప్రభుత్వం జీఓ నెం.2 విడుదల చేయటం దుర్మార్గమన్నారు. 1.20 లక్షల మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఉన్న 1 శాతం మార్జిన్ తో పని చేస్తున్న ప్రభుత్వ రంగ ఆప్కాస్ ను రద్దుచేసి 4 శాతం మార్జిన్ ఇచ్చేలా ప్రయివేటు కాంట్రాక్టర్ల ద్వారా ఉద్యోగులను నియమించేలా తీసుకున్న నిర్ణయాన్ని సిఐటియు ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రైవేట్ విధానంలో ఉంటే కార్మికులకు , ఉద్యోగులకు సకాలంలో వేతనాలు వచ్చే పరిస్థితి లేదని 100 కోట్ల పిఎఫ్ లు బకాయిలను ఎగ్గొట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయక అనారోగ్యం పడిన వారు చికిత్స పొందలేక చనిపోయిన వారిని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఆప్కాస్ ను రద్దు చేయడమంటే 2.40 లక్షల మంది కాంటాక్ట్ , ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అన్యాయం చేయడమే అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పునరాలోచన చేయాలన్నారు.ఆప్కాస్ రద్దు చేయడమంటే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టడమేనన్నారు. జిఓ నెం.2 రద్దు చేసి మినిమం టైం స్కేల్ అమలు అయ్యే విధానాన్ని కొనసాగించాలన్నారు. ఆప్కా ను రద్దు చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా తమ జెఏసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు.కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయకపోగా ప్రైవేట్ ఏజెన్సీలకు కట్టబెట్టడం ఏ మాత్రం సరికాదన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగేష్, ఉదయ్, నరసింహ, పుల్లయ్య,ప్రతాప్ మరియు ఆప్కాస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 17న జరిగే ధర్నాను జయప్రదం చేయాలి: సిఐటియు



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ :ఈనెల 17 వ తేదీ సోమవారం ఉదయం పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద జరిగే ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జమ్మలమడుగు అధ్యక్షులు జి. ఏసు దాస్, అంగన్వాడీ యూనియన్ నాయకులు భాగ్యమ్మ, లక్ష్మీదేవి పేర్కొన్నారు. గురువారం జమ్మలమడుగు పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలోని సిడిపిఓ రాజేశ్వరి దేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి మినిట్స్ ఇచ్చిందని కానీ కుటమి ప్రభుత్వం అంగన్వాడి సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 26000 ఇవ్వాలని గ్రాడ్యుటి అమలు చేయాలన్నారు.మినీ సెంటర్ లను మెయిల్ సెంట్రల్‌గా మార్చుతూ జీవో ఇవ్వాలన్నారు. సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. హెల్పర్లు ప్రమోషన్లకు నిర్దిష్ఠమైన గైడ్లెన్స్ రూపొందించి అమలు చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న అంగన్వాడి సెంటర్‌ల అద్దెలు,టి.ఏ బిల్లులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని యాప్లను కలిపి ఒకే ఆప్‌గా మార్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలు భావితరాలకు ఆదర్శంగా మెలగాలి

### సీనియర్ సివిల్ జడ్జి పద్మశ్రీ




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: హైకోర్టు ఆదేశాల మేరకు పోరుమామిళ్ల మండలంలోని పులివీడు గ్రామాన్ని ఆదర్శ గ్రామం గా నిర్ణయించిన సందర్భంగా గురువారం బద్వేల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి పద్మశ్రీ మరియు బద్వేల్ న్యాయవాదులు కృష్ణ, అజాజ్ బాషా, శ్రీనివాసులు, పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి కలిసి పుల్లివీడు గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రామంలో ప్రజలు భావితరాలకు నీతి నిజాయితీగా ఉండాలని న్యాయమూర్తులు కోరారు. కోర్టులకు, స్టేషన్లకు తిరగకుండా ప్రతి గ్రామం ఆదర్శంగా నిలిచి ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని కోరారు. న్యాయవాదులు మాట్లాడుతూ భార్య భర్తల సమస్యల గురించి మరియు ఆస్తిపాస్తుల తగాదాల గురించి వాటి సమస్యలు వస్తే కేసులు గొడవలు లేకుండా పరిషరించుకోవాలని మాట్లాడారు. పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి మాట్లాడుతూ న్యాయాన్ని చట్టాన్ని ప్రజలు ఏ విధంగా ఉపయోగించుకోవాలో తెలిపి ప్రతి విషయంలో ప్రజలు జాగ్రత్త గా మెలిగి సమస్యలను సృష్టించుకోకుండా మంచి జీవితం గడపాలని గ్రామ ప్రజలకు విన్నవించారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి ఆరుగురు అరెస్ట్, నగదు స్వాదినం

చాపాడు మేజర్‌న్యూస్ : చాపాడు మండలంలోని సిద్ధారెడ్డిపల్లె గ్రామంలో గురువారం పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసి వద్ద నుండి 3వేల రూపాయలు నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చాపాడు ఎస్సై చిన్న పెద్దయ్య తెలిపారు.

# భూసమస్యను వెంటనే పరిష్కరించాలి

**భూస్వాముల నుండి రక్షణ కల్పించండి తాసిల్దార్‌కు దళితుల వినతి**



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని తంబళ్లపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని సింగరాయపల్లె గ్రామ దళితుల భూములను దౌర్జన్యంగా ఆక్రమించు కుంటున్న అగ్రకులాల వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని సింగరాయపల్లె గ్రామ దళితులు గురువారం కలసపాడు మండల తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు అగ్ర వర్ణ భూస్వాముల నుండి రక్షణ కల్పించాలని కోరారు మండలంలోని సింగరాయపల్లి సమీపంలో అయ్యవారిపల్లి పొలం లోని ప్రభుత్వ భూమి సర్వే 1బీ.అయ్యవారిపల్లె గ్రామ పొలం దళిత మాదిగ కులానికి చెందిన వారికి 82,ఎకరాలు పంపిణీచేసినారు. సదరు భూములను ఎంతో వ్యయ ప్రయాసలకోర్చికష్ట పడి సాగు చేసుకుంటున్న పేదల భూమిపై భూస్వాములైన అగ్రకులాల వారు దౌర్జన్యంగా ఆక్రమించుకొని పేద దళితుల పై వివక్ష చూపుతున్నారని దళితులు కలసపాడు మండల తహసీల్దార్ ను కోరారు.మండలంలోని వన్ బి లో పేదలతో పాటు అగ్రవర్ణ కులాలవారు వేలాది ఎకరాలను ఆక్రమించు కొనడంతో పాటు దళిత గిరిజన జాతి కులాల వారికిచ్చిన భూములను దౌర్జన్యంగా ఆక్రమించు కుంటున్నప్పటికీ రెవిన్యూ అధికారులు పట్టించు కోవడం లేదని వారు తమ అవేదన వ్యక్తం చేశారు.గతంలో భూస్వాములు రాజకీయ నాయకులు సింగారాయపల్లె దళిత వర్గాల వారుసాగు చేసుకుంటున్న భూములను కొనడం,స్వాదీనం చేసుకున్నారని దళితులు ఆందోళన చెందుతున్నారు ఐతే వారు కూడా పేద దళితులపై దయ తలచి పేద దళితులకు న్యాయం చేయాలని సింగరాయ ప్రజలు గ్రామ పెద్దలు వెంబడి కిరణ్ ప్రసన్న బాలస్వామి కిరిటీ . సింగరయ్య అభిషేక్ గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలు. కోరారు.

# ఎదుగుదల లోపాలు ఉన్న పిల్లలను గుర్తింపు





కడప, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా జి.శ్రీదేవి, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఇంటింటా న్యాయ ప్రచారం నిర్వహిస్తున్నాము. పుట్టినప్పటి నుండి 18 సంవత్సరాల లోపు గల పిల్లలకు పుట్టుకతో వచ్చే ఎదుగుదల లోపాలకు సంబంధించిన సమస్యల గుర్తింపు, నివారణ కొరకు ఇంటింటి న్యాయ ప్రచారము నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 46 టీమ్లను ఏర్పాటు చేయడం జరిగినది. ఒక్కొక్క టీం లో ఒక ప్యానల్ న్యాయవాది, ఒక పారా లీగల్ వాలంటరీ, ఒక ఏఎన్ఎం, ఒక ఆశా వర్కర్, ఒక అంగన్వాడి వర్కర్, ఒక వైద్యాధికారి, భవితా సెంటర్ నిర్వాహకులు మొదలైన వారు పాల్గొంటారు. ఈ టీం ఇంటింటా న్యాయాన్ని ప్రచారం నిర్వహించి అర్హులను గుర్తించడం జరుగుతుంది. వారికి తగు సహాయం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందించబడుతుంది. ఈ సదవకశాన్ని ప్రత్యేక పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి, వీరి కోసం గౌరవ జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) వారి బాలల సంరక్షణ కొంకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024, జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ (నల్సా) వారి మానసిక అనారోగ్యం ఉన్న వ్యక్తులు, మేధో వైకల్యాలున్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు పథకం 2024 పథకములను ప్రవేశపెట్టినది, సద్వినియోగం చేసుకోవాలి, వికలాంగుల హక్కుల చట్టం 2016, మానసిక ఆరోగ్యం సంరక్షణ చట్టం 2017, జాతీయ మానసిక ఆరోగ్య విధానం 2014, బాల్య వివాహాలు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456, ఉచిత న్యాయ సహాయము మొదలగు అంశాలను వివరించారు. ఈ ఇంటింటా న్యాయ ప్రచారంలో జిల్లా వ్యాప్తంగా 5820 గృహాలను విజిట్ చేయడం జరిగినది అందులో 108 మంది ఎదుగుదల లోపాలు ఉన్న పిల్లలను గుర్తించడం జరిగినది. వారికి కడప మరియు ప్రొద్దుటూరులో గల జిల్లా సత్వర చికిత్స కేంద్రము / జిల్లా బాల భవిత కేంద్రమును సంప్రదించవలసినదిగా తెలియజేయడమైనది. జిల్లా సత్వర చికిత్స కేంద్రాలు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ కడప మరియు ప్రొద్దుటూరు సెల్ నెంబర్ 9014265600 మరియు డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ సెల్ నెంబర్ 8121952684. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారి దృష్టికి తీసుకుని రావచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటరీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు, వైద్యాధికారులు, భవితా సెంటర్ నిర్వాహకులు మొదలైన వారు పాల్గొన్నారు.

## హెల్మెట్ వాడకంపై వాహనదారులకు అవగాహన



**కలికిరి మేజర్‌న్యూస్ :** వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని సిఐ రెడ్డి శేఖర్ రెడ్డి సూచించారు. బుధవారం కలికిరి పోలీస్ స్టేషన్ నందు వాహనచోధకులకు హెల్మెట్ వాడకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాల బారినుండి తప్పించుకోవడానికి హెల్మెట్ ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి వాహనదారులు హెల్మెట్ వాడాలని, రోడ్డు భద్రత నియమాలను ఉల్లంగించరాదని, మద్యం త్రాగి వాహనం నడుపరాదని, భద్రంగా డ్రైవ్ చేసి సురచితంగా ఇంటికి చేరుకోవాలని సూచించారు.

## ఘనంగా ముగిసిన కాశీనాయన ఉత్సవాలు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్దపల్లి గ్రామ పంచాయతీ శివుని పల్లె గ్రామ సమీపాన వెలసిన సద్గురు కాశిరెడ్డి నాయన స్వామి తిరుణాల మహోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాలతో ఘనంగా ముగిసిన కాశిరెడ్డి నాయన స్వామి ఉత్సవాలు ఉదయం స్వామి వారి దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు అనంతరం మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు సాయంత్రం నాలుగు గంటల నుండి బండలాగుడు పోటీ నిర్వహించారు గెలుపొందిన వారికి బహుమతులు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





# సమర్ధ నాయకత్వం ఎస్.ఏ.కరీముల్లా సొంతం

**– కొనియాడిన సత్యనారాయణ మెడికల్స్ అధినేత ఎన్.సత్యప్రసాద్**

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** సమర్ధ నాయకత్వం ఎస్.ఏ.కరీముల్లా సొంతమని అన్నమయ్య జిల్లా మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి,సత్యనారాయణ మెడికల్స్ నిర్వాహకులు ఎన్.సత్యప్రసాద్ పేర్కొన్నారు.ఇటీవల టెలికాం అడ్వైజరీ కమిటీ డైరెక్టరుగా జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా నియమితుల య్యారు.ఈ నేపథ్యంలో గురువారం ఎస్.ఏ.కరీముల్లాను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సత్యప్రసాద్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని,పార్టీ బలోపేతానికి అలుపెరుగని కృషి చేశారన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డితో సన్నిహిత సంబంధాలు ఆయన కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు.ఆయన సమర్ధతను గుర్తించి అన్నమయ్య జిల్లా వక్ఫ్ చైర్మన్ పదవిని అప్పగించింద న్నారు. ఆయన సతీమణి 14వ వార్డు కౌన్సిలర్ షేక్ షబా నాతో కలిసి ప్రజలకు నిస్వార్ధమైన సేవలు అందిస్తు న్నారని కొనియాడారు.భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని సత్యప్రసాద్ వెల్లడించారు.

